17వ వసంతంలోకి
సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
మంగళవారం 5 మార్చి 2024
పేజీలు : 10

ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు

## అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి




**జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి**

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మార్చి04)ః ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్సు హాలు నుండి అన్ని మండలాల ఏం పిడి ఓ లు, ఎ పి ఓ లు , టి ఎ లతో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మిగతా 3లో

# బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ రాజకీయ చదరంగం

## - మేయర్ వర్సెస్ డిప్యూటీ మేయర్ వర్గాలుగా చీలి రాజకీయం చేస్తున్న వైనం





గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 04) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, తెలంగాణ పార్టీ ఇంచార్జ్ దీపా మున్షి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో కార్పొరేటర్లు బుర్ర సాగర్‌గౌడ్, పద్మావతి పాపయ్య యాదవ్, గోకరి శ్రీలత సురేష్‌గౌడ్‌లతో కలిసి మేయర్ పార్టీ మారారు. దీంతో కార్పోరేషన్ ప్రజలు ఒక్కసారిగా అవాక్కయ్యారు. నిన్న మొన్నటిదాకా కాంగ్రెస్ పార్టీ మీద దుమ్మెత్తి పోసిన నాయకులు ఒక్క సారిగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే బీఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరడంతో డిప్యూటీ మేయర్ వర్గానికి చెందిన 14 మంది కార్పొరేటర్లు ఏం చేయాలో అర్థం కాని పరిస్థితుల్లో ఉన్నారు. మేయర్‌పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాసం పెట్టిన తర్వాత స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ 16 మంది కార్పొరేటర్లపై పత్రిక సమావేశం పెట్టి అంతు చూస్తామని బెదిరించడంతో పాటు రాబోయే ఎన్నికల్లో 16 మందికి టికెట్లు ఎలా వస్తాయో చూస్తానని బహిరంగంగ హెచ్చరించడంతో ఇక లాభం లేక 16 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీ పెద్దలతో సంప్రదింపులు చేపట్టి కాంగ్రెస్ పార్టీ చేరుతున్నట్లు తెలిపారు. 16 మంది కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరుతామని అనుకునే సమయంలోనే సోమవారం ఒక్క సారిగా మణికొండ మున్సిపల్ చైర్మెన్ కస్తూరి నరేందర్ ఆధ్వర్యంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఇదిలా ఉంటే ఎన్నో సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని జెండా మోసిన కార్యకర్తలు నాయకులు ఇలా కొత్తగా వచ్చిన వారిని పార్టీలో చేర్చుకుంటే తమ పరిస్థితి ఏంటని కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఆందోళన చెందుతున్నారు. ఈ రాజకీయ చదరంగంలో ఇంకా ఎన్ని మార్పులు వస్తావని ప్రజలు వేచి చూస్తున్నారు. రాజకీయంలో శాశ్వత మిత్రులు శాశ్వత శత్రువులు ఉండరు అనడానికి ఇదే నిదర్శనమని విస్తుపోతున్నారు. అధికారంలో ఏ పార్టీ ఉంటే ఆ పార్టీ పాడుతున్న నేటి రాజకీయ నాయకులు అని స్థానిక ప్రజలు చర్చించుకుంటున్నారు.

## 6న పాలమూరుకు సీఎం రాక

**- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 04) : ఈ నెల 6న పాలమూరు జిల్లాకు సీఎం రేవంత్‌రెడ్డి వస్తున్నట్లు షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మన పాలమూరు బిడ్డ రేవంత్‌రెడ్డి సీఎంగా ప్రమాణ స్వీకారం చేయడం మన జిల్లాకు గర్వకారణమన్నారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఇచ్చిన హామీల అమలు చేయడం జరుగుతుందని, ఇందులో భాగంగా పాలమూరులో నిర్వహించే సీఎం బహిరంగసభకు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బాబర్‌ఖాన్, రఘు, కొంకళ్ల చెన్నయ్య, చెంది తిరుపతిరెడ్డి, బాల్‌రాజ్‌గౌడ్, రాజు, చంద్రశేఖర్, శ్రీకాంత్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, కృష్ణారెడ్డి, గంగనమోని సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకుందాం

- 6నుండి 11వ తేది వరకు కీసరగుట్ట బ్రహ్మోత్సవాలు
- జిల్లా కలెక్టర్ గౌతమ్ అధ్యక్షతన కీసర గుట్టలో అధికారులతో సమిక్ష
- ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా పరిషత్ చైర్మన్
- మల్లిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి



కీసర,మేజర్‌న్యూస్ః కీసర రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలకు అధికారులందరూ సమన్వయము తో పని చేసి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు పూర్తీ చేయాలని మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. కీసర రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ఈనెల 6 వ తేదీ నుంచి 11వ తేదీ వరకు జరగనున్న నేపథ్యంలో సోమవారం కీసర గుట్టకు వెళ్ళిన కలెక్టర్ గౌతమ్, జిల్లా పరిషత్ చైర్మన్ మల్లిపెద్ది శరత్ చంద్రా రెడ్డి, డిసిపి పద్మజ, ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి, జిల్లా అదనపు కలెక్టర్లు అభిషేక్ అగస్త్య, విజయేందర్ రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ తటాకం నాగలింగం శర్మ, ఆలయ ఈవో నరేందర్ లతో కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. మిగతా 3లో



# బిఎంసి కమిషనర్ జి.రఘుకు వినతి



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 04): బాలాపూర్ గ్రామంలోని మాలల స్మశాన వాటిక లో కనీస వసతులు కల్పించాలని కమిషనర్ జీ రఘుకు వినతి. బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ ప్రొడక్షన్ సొసైటీ వాటిక సమస్యలపై (ఎస్ సి ఆర్ పి ఎస్ ) అధ్యక్షుడు గుండె నాగార్జున బాబు ఆధ్వర్యంలో మాలల స్మశాన వాటిక లో కనీస వసతులు కల్పించాలని సోమవారం బి ఎం సి ప్రజా ప్రతినిధి డిప్యూటీ మేయర్ తోపాటు కమిషనర్ జీ రఘుకు వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం నాగర్జున బాబు మాట్లాడుతూ....మాలల స్మశాన వాటికలో నీళ్లు, స్ట్రీట్ లైట్స్ స్మశాన వాటిక చుట్టూ ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని కోరారు. ఎవరైనా మరణిస్తే వారి బంధువులు మాలల బస్తీవాసులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఈ ఇబ్బందులు అతి తొందరలో పరిష్కరించి ఏలాంటి సమస్యలు లేకుండా ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్ క్యాస్ట్ ప్రొడక్షన్ సొసైటీ సిబ్బంది, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ముగిసిన డబిల్ గూడా ప్రీమియర్ లీగ్



మహేశ్వరం, మేజర్ న్యూస్ ( మార్చి 04): మండల పరిధిలోని డబిల్ గూడలో నిర్వహించిన క్రికెట్ ప్రీమియర్ లీగ్ సీసన్ 7 ముగిసింది. ఈ క్రీడలలో విజేతగా ఉపేందర్ టీమ్ నిలిచింది. ఇట్టి టోర్నమెంట్ లో 4 టీమ్ లు తలపడగా ఉపేందర్ టీమ్ విజేతగా నిలవగా..భగత్ టీమ్ రనర్స్ గా నిలిచారు. ఉత్తమ క్రీడాకారుని బహుమతి ఆవుల వెంకటేష్ అందించారు. ఈ కార్యక్రమంలో రవిందర్ ,రాములు ,గారు,పాండు, పి. ప్రసాద్,ప్రకాష్ ,కె. జంగయ్య ,ఓం ప్రకాష్ ,కరుణాకర్ ,బి. యాదయ్య ,బాలకృష్ణ గౌడ్ , యువకులు, గ్రామ, పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్డు పనులను ప్రారంభించిన ఎంపిపి సునీతా అంధ్య నాయక్



మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 5) : కొత్వాల్ చెర్వు తండా గ్రామ పంచాయతీలో ఎన్ఆర్ జిఎస్ నిధులు 10 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ఇంఛార్జి ఎంపీపీ సునీత అంధ్య నాయక్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ జె.భద్రు నాయక్ ,మాజీ సర్పంచ్ మోతీలాల్ ,మాజీ ఉపసర్పంచ్ లక్ష్మణ్ నాయక్,మాజీ వార్డ్ మెంబెర్స్ రవీందర్ నాయక్ , లాలూ నాయక్, రేడ్య నాయక్, సూర్య నాయక్,రవి నాయక్ ,గ్రామ పెద్దలు మున్యా నాయక్, రాము ,లక్ష్మణ్, శశికాంత్ , రవి, రాజు, రమేష్, నరేష్, వినోద్,మహేష్, చంద్రకాంత్ ,శివ, నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఉప్పల చారిటబుల్ ట్రస్టు ఆర్థిక సహాయం



తలకొండపల్లి, మేజర్న్యూస్ (మార్చి 04) : మండల పరిధిలోని మెదక్ పల్లి గ్రామానికి చెందిన రాగుల కృష్ణయ్య(70) గత కొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ సోమవారం మృతి చెందారు. కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న రాగుల కృష్ణయ్య మృతి చెందడం పట్ల కుటుంబ సభ్యులు కుమారుడు రవి, భార్య రుక్కమ్మ గ్రామస్తులు ఆవేదన వ్యక్తపరిచారు. రాగుల కృష్ణయ్య మృతి చెందిన విషయాన్ని గ్రామ బిఆర్ఎస్ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల ట్రస్ట్ చైర్మన్, జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ట్రస్టు ద్వారా 3వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని మృతుని కుమారుడు రాగుల రవికి అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ నరేష్ రాజ్, బి ఆర్ఎస్ నాయకులు దరువుల శంకర్, తిరుమణి ఈశ్వర్ గౌడ్, మార్చి మల్లయ్య, దరువులరమేష్, దరువుల పాండు, అక్కల అంజయ్య, శానమోని శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

# లయన్స్ క్లబ్ సేవలు ప్రశంశనీయం

– మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి



కడ్తాల్, మేజర్న్యూస్ (మార్చి 04): లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు ప్రశంసణీయమని కడ్తాల్ మాజీ సర్పంచ్ గూడూరు లక్ష్మీనర్సింహ్మారెడ్డి అన్నారు. వేసవికాలం దృష్ట్యా మండల కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆఫ్ అమనగల్ ఆధ్వర్యంలో నూరు రోజులపాటు ఏర్పాటుచేసిన రాగి అంబలి కేంద్రాన్ని సోమవారం సందర్శించి వారు అందిస్తున్న సేవలను మాజీ సర్పంచ్ కొనియాడారు. లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ మాజీ గవర్నర్ గంగాపురం చెన్నకిషన్రెడ్డి పర్యవేక్షణలో ఏర్పాటు చేసిన అంబలి కేంద్రంలో చెన్నకిషన్రెడ్డి మనవరాలు బేబీ అరల్యారెడ్డి జన్మదినం సందర్భంగా ఉచితంగా అందిస్తున్న రాగి అంబలి వితరణను పరిశీలించారు. వేసవికాలంలో మండల కేంద్రంలోని ప్రజలు, ప్రయాణికులు, వృద్ధులు ఇబ్బందులు పడొద్దని మంచి ఆలోచనతో రాగి అంబలిని ఉచితంగా అందజేయడం హర్షించదగ్గ విషయమని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా లయన్స్ క్లబ్ వారి ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని కొనియాడారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లుగౌడ్, కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి అదేవిధంగా లియో క్లబ్ ఆధ్వర్యంలో లియో క్లబ్ యువకుల సేవలు నేటి తరానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి గురిగళ్ళ లక్ష్మయ్య, నాయకులు ఎల్.ఎన్. లక్ష్మయ్య, మాజీ వార్డు సభ్యులు గురిగళ్ళ జంగమ్మ రామచంద్రయ్య, గూద రాజు, జర్పుల పాండు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 4 ) ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో ఉన్న ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలను చాలా చక్కగా బోధించారు. మండల విద్యాధికారి గా బి. శరత్, ప్రధానోపాధ్యాయు రాలిగా అశ్విత, మరో25 మంది విద్యార్థులు. ఉపాధ్యాయులుగా తమ తమ బాధ్యతలను చూడముచ్చటగా నిర్వర్తించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. అలివేలు, ఉపాధ్యాయులు బన్సిలాల్, హనుమంతు, శ్రీను నాయక్, రామచందర్ పాల్గొన్నారు.

# కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం క్యాలెండరు, డైరీ ఆవిష్కరణ



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 4 )కుల వివక్షత వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో రూపొందించిన 20 24 క్యాలెండర్, డైరీను ఆమనగల్లు పద్మ నర్సింగ్ హోమ్, అధినేత డాక్టర్. హేమ్ లాల్ ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ. ఈ క్యాలెండర్ ఎంతో అద్భుతంగ ఉందని డైరీలో ఎంతో సమాచారం ఉండడం అభినందనీయమని. మానవ హక్కులు, మహిళా హక్కులు, ఎస్సీ ఎస్టీ చట్టాలు, సమాచార హక్కు, మహనీయుల జీవిత చరిత్ర, అంబేద్కర్, మహాత్మ జ్యోతిరావు పూలే, పెరియార్ చరిత్ర, సావిత్రిబాయి చరిత్ర తో ఎంతో సమాచారం ఉన్న ఈ డైరీ ని ఆవిష్కరించడం నాకెంతో సంతోషంగా ఉందని డాక్టర్ హేమ్ లాల్ అన్నారు. ఈ డైరీ ఈ నేటి తరానికి ఎంతో అవసరమని ఈ సమాచారాన్ని ప్రతి ఒక్కరికి అందాలని ఆయనకోరారు. ఈ కార్యక్రమంలో కుల వివక్షత వ్యతిరేక పోరాట సంఘం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు దుబ్బ చెన్నయ్య, కార్యక్ గిరిజన సంఘం నాయకులు లాలు, తదితరులు పాల్గొన్నారు.

# ధరణి దరఖాస్తుల పరిశీలన వేగవంతం

రెవెన్యూ సదస్సులు వినియోగించుకోవాలి :తహసీల్దార్ ఆజం అలీ





కేశంపేట్ మేజర్ న్యూస్ (మార్చ్ 4) : భూ సమస్యల పరిష్కారానికి సంబంధించి ధరణి సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని కేశంపేట మండల తాసిల్దార్ ఆజాం అలీ పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కొత్తపేట్ ,చింతకుంటపల్లి, లో ధరణి సదస్సులు నిర్వహించారు. తాసిల్దార్ ఆజాం అలీ ఉప తాసిల్దార్ గీత, ఆర్ ఐ నివేదిత, కొత్తపేట్ తాజా మాజీ సర్పంచ్ నవీన్ కుమార్, జమాల్ ఖాన్ ,యాదయ్య గౌడ్, రైతులు పాల్గొన్నారు. తాసిల్దార్ మాట్లాడుతూ... ప్రభుత్వం మొదటి దశలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించేందుకు ధరణి పోర్టల్లోని వివిధ మాడ్యూళ్లను నియంత్రించే సర్క్యులర్ను సవరించింది. అని తెలిపారు. రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించే విధంగా మొదటి దశ ప్రారంభించింది అందులో భాగంగా కొత్తపేట్ చింతగుంటపల్లి గ్రామాలలో ధరణి దరఖాస్తుల గురించి విచారిస్తున్నామని తెలిపారు.

## త్రాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా : ఎంపీపీ కృప్



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (మార్చి 04): త్రాగునీటి సమస్యను పరిష్కరిస్తానని ఎంపీపీ క్రుపేష్ అన్నారు. సోమవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం పోచారం గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామ సభకు ఆయన ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ వేసవిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశలవారీగా పరిష్కరిస్తానని అన్నారు. గ్రామంలో అంగన్వాడి అభివృాఎద్ధికి, త్రాగునీటి సమస్యను పరిష్కరించడానికి, గ్రామంలో మంచినీటి బోర్ల మరమ్మత్తు కోసం నిధులు మంజూరుకై కృాఎషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఇంద్రసేనారెడ్డి, పంచాయితీ కార్యదర్శి లింగం, అంగన్వాడి టీచర్లు, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్, ఏఎన్ఎం, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# జాతరకు పకడ్బందీగా ఏర్పాట్లు చేసుకుందాం

మొదటిపేజీ తరువాయి...



సమిక్ష సమవేశంలో మాట్లాడుతున్న జిల్లా పరిషత్ చైర్మన్ శరత్‌చంద్రారెడ్డి.

ఈ సందర్భంగా వారికి ఆలయ పండితులు పూర్ణ కుంభంతో కలెక్టర్‌కు స్వాగతం పలికారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో గల సమావేశ మందిరంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సౌకర్యవంతంగా ఉండేందుకు క్యూలైన్‌లను పెంచాలన్నారు. వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నందున ఆర్టీసీ బస్సులు పెంచాలన్నారు. భద్రతా లోపం తలెత్తకుండా పోలీస్ శాఖ పటిష్ట బందోబస్తు నిర్వహించాలన్నారు. భక్తులకు అత్యవసర చికిత్సకై అవసరమైన వైద్య సిబ్బంది, మందులు అందుబాటులో ఉండాలన్నారు. బ్యారీకేడ్, దర్శనం క్యూ లైన్, పార్కింగ్కు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని, ప్రస్తుతం ఎండలు పెరుగుతున్నాయని అందుకు జాతరలో భక్తులకు అందుబాటులో అవసరమైన అన్ని చోట్ల త్రాగునీటిని అందుబాటులో ఉంచాలని వాటర్ వర్క్స్ వారికీ తెలిపారు. జాతరలో పరిశుభ్రమైన వాతావరణం ఉండేలా చూడాలని అందుకు సంబంధించి ఎప్పటికప్పుడు శానిటేషన్ చేయాలని ఈ విషయంలో జిల్లా పంచాయతీ అధికారులు అవసరమైన ప్రత్యేక ఏర్పాట్లు చేయాల్సిందిగా కలెక్టర్ తెలిపారు. కీసర గుట్ట బ్రహ్మోత్సవాల జాతరలో పూజ సామాగ్రి, ఆహార పదార్థాల నుంచి మొదలుకొని అన్ని రకాల వస్తువుల విక్రయానికి సంబంధించి ధరలు భక్తులకు అందుబాటులో ఉండేలా చూడాలని, ఎక్కువ ధరలకు విక్రయించకుండా అవసరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత శాఖ అధికారులు వ్యాపారులకు తెలపాలన్నారు. జాతర రోజుల్లో ఆలయ పరిసరాల్లో అగ్నిమాపక సిబ్బందితో పాటు ఫైరింజన్ను అందుబాటులో ఉంచాలని కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా కీసర ఆలయంకు సంబంధించి ఏమైనా ఇబ్బందులు, సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని ఆలయ ఈవో, ఛైర్మన్‌కు తెలిపారు. మహాశివరాత్రికి కీసరగుట్టలో రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలను అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసి విజయవంతం చేయాలని కలెక్టర్ సమావేశంలో స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో కీసర ఆర్డీవో ఉపేందర్ రెడ్డి, జెడ్పిటీసీలు, ఆలయ కమిటీ సభ్యులు, జిల్లా అధికారులు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పరిసరాల్లో ఏర్పాట్ల పరిశీలనలో అధికారుల బృందం.

# ఈ నెల 9 వరకు ధరణి స్పెషల్ డ్రైవ్ పూర్తి చేయాలి

## జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



పరిగిలో ధరణి స్పెషల్ డ్రైవ్ పనులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 04)ః నిర్ణీత గడువు లోపు ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తి చేయాలనీ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు . సోమవారం వికారాబాద్ జిల్లా పరిగి మండలం తహసీల్దార్ కార్యాలయం లో నిర్వహిస్తున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్



పరిగి తహసీల్దార్‌తో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.

మాట్లాడుతూ ధరణి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆర్ ఎస్ ఆర్ ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. మండలం లో ఎన్ని దరకాస్తులు పెండింగ్ ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు. రీ సర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ ప్రకారం చెక్ చేసుకోవాలని, ఆన్ లైన్ లో ఉండే పహని ప్రకారం చెక్ చేసి రిజెక్ట్ చేయాల్సి వస్తే కచ్చితమైన కారణాలు ఉండాలన్నారు గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్స్పెక్షన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. చాల జాగరూకతతో పాటు వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ ను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఆనంద రావు ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి.

పరిగి మేజర్ న్యూస్ (మార్చి 04)ః ప్రశాంత వాతావరణంలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి తెలిపారు. సోమ వారం జిల్లాలో పరిగి పట్టణంలోని విజ్ఞాన్ జూనియర్ కళాశాలలో పరీక్షా కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. కేంద్రంలో సీసీ కెమెరాలు, వసతులు, పరీక్షా నిర్వహణ తీరును ఆరా తీశారు. ఈ సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తున్నామని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్‌కు అధికారులు వివరించారు. విద్యార్థులు మాస్ కాపీయింగ్ కు పాల్పడ కుండా ఇన్విజిలేటర్లు కఠినంగా వ్యవహరించాలని కలెక్టర్ ఆదేశించారు. పరీక్ష కేంద్రంలోకి విద్యార్థులు సెల్ ఫోన్లు తీసుకురాకుండా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 267 మంది విద్యార్థినీ విద్యార్థులు పరీక్షకు హాజరు కావాల్సి ఉండగా, 261 మంది విద్యార్థులు పరీక్ష కు హాజరయ్యారని, 06 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు సంబంధిత అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. తహసీల్దార్ ఆనంద రావు, కళాశాల ప్రిన్సిపల్ అంజయ్య చీఫ్ సుపరింటెండెంట్ మక్బూల్, డిఓ లక్ష్మయ్య తదితరులు ఉన్నారు.

# అక్రమంగా తమ భూమిలోకి చొరబడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

## బద్రుద్దీన్ హుస్సేన్ సల్మాని



సంఘటన స్థలాన్ని పరిశీలిస్తున్న పోలీస్ అధికారి

వికారాబాద్ మేజర్‌న్యూస్ (మార్చి 04)ః వికారాబాద్ మండలం గోదాంగుడా రెవెన్యూ పరిధిలో ఉన్న 105 సర్వే నంబర్‌లో ఉన్న తన భూమిని ఆక్రమించేందుకు వచ్చిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బద్రుద్దీన్ హుస్సేన్ సల్మాని ఆదివారం వికారాబాద్ పోలీస్ స్టేషన్‌లో పిర్యాదు చేశారు. తన భూమి రక్షణ కోసం వేసుకున్న పెన్సింగ్, కడ్డీలను తొలగించారని తెలిపారు. అంతేకాకుండా తమ వద్ద ఉన్న లేబర్‌ని బెదిరించి పలు రకాలుగా భయభ్రాంతులకు గురి చేశారని అన్నారు. తము లేని సమయాన్ని చూసి దౌర్జన్యంగా మా భూమిలోకి చొరబడి బోర్డులను ధ్వంసం చేశారని తెలిపారు. వికారాబాద్ పట్టణానికి చెందిన ఒక వ్యక్తి అతను 15 మందితో వచ్చి తన ప్రాపర్టీ ని ధ్వంసం చేశారని, పూర్తి ఆధారాలతో పోలీసులకు సమర్పింస్తామని అతని పై చట్టపరమైన చర్యలు తీసుకొని తనకు న్యాయం చేయాలని భద్రుద్దీన్ హుస్సేన్ సల్మాని కోరారు.

# ఉపాధి హామీ పనుల్లో కూలీల సంఖ్యను పెంచేందుకు అధికారులు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

మొదటిపేజీ తరువాయి...

గ్రామ పరిధిలో ఎన్ ఆర్ ఇ జి ఎస్ యంత్రాంగం కూలీల సంఖ్యను పెంచుతూ పనులు చేయించాలని, విధులలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రామాలలో జాబ్ కార్డు ఉన్న వారికీ పని కల్పిస్తూ ముందుకు వెళ్లాలని తె లిపారు. అనుకున్న అంచనా ప్రకారం కూలీల సంఖ్య ను పెంచుకోవాలన్నారు. క్లస్టర్ వారిగా సమావేశాలు ఏర్పాటు చేసుకొని ఊరికి ఉపయోగపడే పనులు చేపట్టాలని, గ్రామా పరిధిలో ఉండే చిన్న చిన్న సమస్యలను మండల అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. వేసవిలో త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆయన ఆదేశించారు. రానున్న వేసవిలో ప్రజలకు త్రాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. రానున్న వేసవి దృష్ట్యా త్రాగునీరు సరఫరా పై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందాలని సూచించారు. గ్రామాలలో ఎక్కడైనా పైప్ లీకేజీ ఉంటె వెంటనే మరమ్మతులు చేపట్టాలని అధికారులకు సూచించారు. పంచాయతి సెక్రటరీలు, ఎఇలు , ఎంపిడిఓల అద్వర్యం లో త్రాగు నీటి సమస్య సమావేశాలు ఏర్పాటు చేసుకొని సమస్య పరిష్కరించే విదంగా ముందుకెళ్ళాలని తెలిపారు. మండలాల వారీగా ఎన్‌ఆర్‌ఇజి ఎస్ పనుల ప్రగతి పై చర్చించారు. ఈ సమావేశంలో డిఆర్‌డిఎ శ్రీనివాసులు, జిల్లా పంచాయతీ అధికారి సుధారాణి , మిషన్ బగీరథ ఇఇ బాబు శ్రీనివాస్, గ్రిడ్ ఇ ఇ చల్మారెడ్డి, ఎంపిడిఓ లు, ఎంపీఓ లు, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత



బొంరాస్‌పేట్, మేజర్ న్యూస్ (మార్చి 4): అనుమతి లేకుండా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. ఆదివారం రాత్రి బొంరాస్‌పేట్ శివారులో గల ఇటుక బట్టి సమీపంలో టీఎస్ 06 ఈఎఫ్ 5463 నెంబరు గల ట్రాక్టర్ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా నమ్మదగిన సమాచారం మేరకు ట్రాక్టర్‌ను పట్టుకొని స్టేషన్‌కు తరలిం చినట్లు ఎస్సై అబ్దుల్ రవూఫ్ తెలిపారు. మద్దిమడుగు తండాకు చెందిన ట్రాక్టర్ డ్రైవర్ కేతావత్ రాములుపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

# లారీ ఢీకొనడంతో వ్యక్తికి గాయాలు



ధారూర్, మేజర్ న్యూస్ (మార్చి 04)ః లారీ ఢీకొని ఓ వ్యక్తికి గాయాలైనట్లు ఎస్సై వేణుగోపాల్ గౌడ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రంలో సోమవారం ఉదయం అందాజ 07:30 గంటల సమయంలో యాలాల మండలం సంగంకుర్దు గ్రామానికి చెందిన నల్ల చంద్రప్ప (57) తండ్రి లాలప్ప అను వ్యక్తి తన టీవీఎస్ ఎక్సెల్ లూనా బైక్ పై వికారాబాద్ వెళ్ధామని బయలుదేరి, ధారూర్ కూరగాయల మార్కెట్ నుండి వికారాబాద్ వైపుకు వెళ్లడానికి యూటర్న్ తీసుకుం టుండగా, వెనుక నుంచి లారీ నెంబరు కెఎ 46 1490 గల లారీ అతివేగంగా, అజాగ్రత్తగా వచ్చి అతని వాహనాన్ని ఢీకొనడం తో అతని తలకు రక్త గాయం జరిగింది. అతని కొడుకు నల్ల ప్రశాంత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులనుతీర్చిదిద్దుతాం

● ప్రధానోపాధ్యాయుడు హన్మంత్ నాయక్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (మార్చి 04)ః శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టపహాడ్ జెడ్ పి హెచ్ ఎస్ పాఠశాలలో నిర్వహించిన కాంప్లెక్స్ ప్రాథమిక స్థాయి క్విజ్ పోటీలో ప్రథమ పురస్కారం అందుకున్న ఎంపీ యుపిఎస్ అంతారం పాఠశాల విద్యార్థులు బహుమతులు అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంత్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యానా విద్యార్థిని విద్యార్థులకు ప్రవేటు పాఠశాలలకు దీటుగా తీర్చిదిద్దామని అయన ఆశాభావం వ్యక్తం చేశారు. విద్యార్థు లకు ధృవపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీమాటూరు వెంకట సుబ్బారావు ఇంజనీరింగ్ కళాశాలకు ఏ ఐ ఎంఈ ఆర్ఎస్ ఔట్రీచ్ అవార్డు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 04): బడంగ్పేట్ సమీపంలోని నాదర్గుల్ లో ఉన్న మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాలకు ఏ ఐ ఎం ఈ ఆర్ ఎస్ అవార్డు రావడం గర్వకారణం అని కొనియాడారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ గ్రామంలో ఎం వి ఎస్ ఆర్ ఈ సి ఇంజనీరింగ్ కళాశాలలో ఔట్రీచ్ అవార్డు ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ మెడికల్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ సొసైటీ (ఏఐ ఎం ఈ ఆర్ ఎస్) హైదరాబాదులోని సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్లో ఇంజనీరింగ్ విద్యా రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన మాతృశ్రీ ఇంజనీరింగ్ కళాశాల గుర్తించి ఈ అవార్డు ను బహుకరించారు. కళాశాల తరఫున ప్రిన్సిపల్ డాక్టర్ జి కనకదుర్గ అవార్డు స్వీకరించారు. అంతేకాకుండా కళాశాల నుండి డాక్టర్ కె.వేణుగోపాలరావు జీవితకాల సాఫల్య అవార్డుకు ప్రొఫెసర్ జయశ్రీ హనుమంతరావు, స్టూడెంట్స్ మెంటర్షిప్ డెవలప్మెంట్ అవార్డుకు డాక్టర్ ఏవీ కృష్ణ ప్రసాద్, మాస్టర్ అవార్డులకు ఎంపికయ్యారు. సమాజ సంక్షేమమే లక్ష్యంగా లోతుగా పరిశోధనలు జరగాలని వక్తులు పునర్గాటించారు. ఈ అవార్డులో సీ ఎం ఆర్ టెక్నికల్ క్యాంపస్ వేదికగా అవార్డులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డి, పద్మశ్రీ అవార్డు గ్రహీతలు డాక్టర్ బి.ఎల్ దీక్షితులు మల్లారెడ్డి, యూనివర్సిటీ వైస్ చాన్సలర్ వి ఎస్ కె రెడ్డి వ్యక్తిగత వికాస నిపుణులు గంప నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ కనకదుర్గ మాట్లాడుతూ... ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ మెడికల్ ఇంజనీరింగ్ రీసెర్చర్స్ సొసైటీ ప్రతిష్టాత్మకమైన కళాశాల అవార్డు ఏఐ ఔట్రీచ్ అవార్డుతో ఎం వి ఎస్ ఆర్ కళాశాలను సత్కరించినందుకు మేము చాలా సంతోషిస్తున్నామన్నారు. అదేవిధంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో అవగాహన విద్య, సమాజ ప్రమేయన్ని ప్రోత్సహించడంలో మాటూరు వెంకట సుబ్బారావు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్కు అసాధారణమైన నిబద్ధతను ఏ వన్ కమ్యూనిటీ ఔట్రీచ్ అవార్డు గుర్తించినందుకు గర్వకారణంగా ఉందన్నారు. విద్యను అందుబాటులోకి ప్రభావవంతంగా చేయడానికి ఉద్దేశించిన వివిధ ఔట్రీచ్ కార్యక్రమాలు వర్క్ షాపుల కార్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న విద్యార్థులు, అధ్యాపకుల సిబ్బంది కృషి, అభిరుచి సహకార స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందన్నారు. కళాశాలకు ఐటీ డిపార్ట్మెంట్ ప్రొఫెసర్లకు అవార్డులు రావడం గర్వకారణమని మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ చైర్మన్ పివిఆర్ కశ్యప్, సెక్రెటరీ డాక్టర్ కేపీ శ్రీనివాస్ రావు ప్రిన్సిపల్ డాక్టర్ కనకదుర్గ డివిఎల్ అండ్ ఐటి హెచ్ ఓ డి ప్రొఫెసర్ జయశ్రీ, హనుమంతరావు ప్రొఫెసర్ ఏ వీ కృష్ణకుమార్ స్పాక్ ఏఐఎంఈఆర్ చాప్టర్ సీత సౌజన్యాలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఎస్ టి ఎస్ మూర్తి,ప్లేసెంట్స్ ప్రొఫెసర్ ప్రసన్నకుమార్ హెచ్వోడీలు టీచింగ్ నాన్ టీచింగ్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వర కాలనీలో అభివృద్ధికి చొరవ చూపాలి : బీజేఎంసీ కమిషనర్ శరత్చంద్ర



గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 04) : విఘ్నేశ్వర కాలనీలో అభివృద్ధి పనులు ఎందుకు చేపట్టడం లేదని సమాచార హక్కు చట్టం కింద బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కమిషనర్ శరత్చంద్రను కాలనీవాసులు కోరారు. ఈ మేరకు వారు మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత నాలుగైదు సంవత్సరాల నుంచి విఘ్నేశ్వర కాలనీలో లక్షల రూపాయలు ఇంటి పనులు చెల్లిస్తున్నామని అన్నారు. అయినా కూడా తమ కాలనీలో ఇంత వరకు కార్పోరేషన్ నిధుల నుంచి ఒక్క రూపాయి అభివృద్ధి పనులను చేపట్టలేదని అన్నారు. ఎందుకు వివక్ష చూపిస్తున్నారని అన్నారు. ఈ మధ్యకాలంలో కంటి తూడుపు చర్యగా 29 లక్షలు భూగర్భ డ్రైనేజీ పనులను ఆమోదం తెలిపారని అన్నారు. తమ కాలనీలో మౌలిక వసతులు లేక కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సూచించారు. బీజేఎంసీ కమిషనర్ తమ కాలనీలోని సమస్యలపై దృష్టి సారించి యుద్ధ ప్రతిపాదికన భూగర్భ డ్రైనేజీ, సీసీ రోడ్లు పనులను చేపట్టాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నేరెళ్ల శ్రీనివాస్, ఎండీ సర్దార్, తివారి, కాలనీ అధ్యక్షులు జయప్రకాష్, కాలనీపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు చట్టసభల్లో వాటా వచ్చేవరకు పోరాడాలి

**-తెలంగాణ బిసి సంగం నాయకులు పుటం పురుషోత్తం రావు -మహా పాదయాత్ర ప్రారంభించిన బీసీ సంఘాలు**

**-సిరిపురం యాదయ్య కు నివాళులు అర్పించిన బీ సి మహాపాద యాత్ర యాత్రికులు**



మహేశ్వరం, మేజర్ న్యూస్ మార్చి 04) బీ సిలకు చట్ట సభలలో వాటా సాధించే వరకు విశ్రామించ వద్దని తెలంగాణ బీసీ సంగం నాయకులు పుటం పురుషోత్తమరావు అన్నారు. బీసీలకు చట్టసభల్లో వాటా ఇవ్వాలని పండుగ సాయన్న స్మృమతి స్థలం మిరగోని పల్లి నుండి సర్దార్ పాపన్న కీలా షాపూర్ వరకు జరుగుతున్న మహా పాద యాత్ర నాగారంలోని సోమవారం మహేశ్వరం మండలం నాగారం గ్రామం తెలంగాణ ఉద్యమ అమర వీరుడు సిరిపురం యాదయ్య సమాధిని సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సందర్భంగా రాష్ట్ర బీ సీ నాయకులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ మాట్లాడుతూ... సిరిపురం యాదయ్య లాంటి ఎందరో అమర వీరుల త్యాగలతో ఏర్పాటు అయినా తెలంగాణ సామాజిక తెలంగాణ గా మారలన్నారు. కోళ్ల పడకల్ నుండి శంషాబాద్ వరకు పాద యాత్ర సాగింది. పాదయాత్రకు.... అమీర్ పేట మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు వాడికెల పాండు పటేల్ నాయకత్వం లో ఆవుల యాదయ్య పటేల్, ఇమ్మడి ప్రవీణ్ పటేల్, శంకరాయ్య పటేల్ లు మరియు రాజు గోల్లూరి స్వాగతం పలికారు. పాద యాత్రలో తెలంగాణ హిందూ బీ సి మహా సభ అధ్యక్షులు బత్తుల సిద్దేశ్వర్ పటేల్, తెలంగాణ బీ సి సంక్షేమ సంఘం అధ్యక్షులు మేక పోతుల నరేందర్ గౌడ్, జాతీయ జె ఏ సి అధ్యక్షులు సాయిని నరేందర్, పులిగిరి క్షేత్రియ ఆవుల రామారావు పటేల్, తెప్ప అరుణ పటేల్,సింగారపు అరుణ, వెలుగు వనిత, ఘడిశే విమల, వనజ, వెలుగు వెన్నెల తదితరులు పాదయాత్ర లో పాల్గొన్నారు.

# ఉత్సాహంగా దర్గాకు గంధం ఊరేగింపు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్04):చారిత్రాత్మకమైన పహాడీ షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ 758వ ఉర్సు ఉత్సవాలలో భాగంగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ తరపున ఆదివారం రాత్రి (సందల్) గంధం ఊరేగింపు ఉత్సాహంగా నిర్వహించారు. పహాడీ షరీఫ్ ఇన్స్పెక్టర్ పి గురువారెడ్డి, ఎస్సైలు మధు, శ్రీనివాస్, భాస్కర్,వెంకటేశ్వర్లు తలపై పూలు,చాదర్ లు తీసుకెళ్లి బాబా షర్ఫుద్దీన్ కు సమర్పించి, ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా దర్గా మతవల్లిలు,నాయకులు పోలీసులకు ఘన స్వాగతం పలికారు. అనంతరం సీఐ గురువారెడ్డి మాట్లాడుతూ. చారిత్రాత్మక పహడి షరీఫ్ బాబా షర్ఫుద్దీన్ దర్గాకు పోలీస్ స్టేషన్ నుండి గంధం,పూలు, చాదర్ సమర్పించడం అదృష్టకరమని అన్నారు.బాబా షర్ఫుద్దీన్ ఆశీస్సులు ప్రజలపై ఎల్లవేళలా ఉండే విధంగా ప్రార్థనలు చేశామని తెలిపారు.గంధం ఊరేగింపులో పహాడీ షరీఫ్ పోలీస్ అధికారులు, సిబ్బంది, నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ హిమాయత్సాగర్లో స్మశానవాటికకు రోడ్డు సౌకర్యం కల్పించాలి

## కార్పొరేటర్ ముద్దం రాము

గండిపేట్, మేజర్న్యూస్ (మార్చి 04) : బండ్లగూడ జాగీర్ హిమాయత్సాగర్లోని స్మశానవాటికకు రోడ్డు మార్గం లేకపోవడంతో స్థానికప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, సమస్యకు పరిష్కారం చూపాలని కార్పొరేటర్ ముద్దం ఎమ్మార్వోను కోరారు. ఈ మేరకు మర్యాదపూర్వకంగా కలిసి సమస్యను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్మశానవాటికకు రోడ్డు మార్గం లేనందున ప్రైవేట్ స్థలం ఉపయోగిస్తున్నందుకు ఆ స్థల యజమాని గ్రామస్తులపై కేసులు పెట్టడం జరుగుతుందన్నారు. అలాగే గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇళ్ల స్థలాలు లేని వాళ్లకు ఆ పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో కూడా రోడ్డు మార్గం లేనందున ఇప్పటికీ పేదవాళ్లు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. కావున ఆర్డీవోకు ఈ రెండు సమస్యలపై పూర్తి వివరాలు వివరించి రోడ్డు మార్గాలు చూపి శాశ్వత పరిష్కారం చూపాలని కోరినట్లు తెలిపారు. ఈ సమస్యలపై ఎమ్మార్వోతో చర్చించి త్వరలోనే పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హిమాయత్సాగర్ మాజీ సర్పంచ్



వీ.ఆంజనేయులు, కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



కందుకూరు, మేజర్ న్యూస్ (మార్చి04): వారంతా చిన్ననాటి స్నేహితులు.. ఒకేచోట చదువుకున్నారు.. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు.కందుకూరుమండలంలోని రాచులూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2006?07 బ్యాచ్కు చెందిన పూర్వ విద్యార్థిని, విద్యార్థులు నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు శ్రీనివాస్, పాండురంగా రెడ్డి,లత మంగేశ్వరి లను శాలువతో ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్ఫోన్లలో బంధించుకున్నారు. పూర్వ విద్యార్థులు బాలేష్ ముదిరాజ్, నర్సింహ చారీ, శ్రీధర్,మహేష్ ,ప్రవీణ్ చారి,ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




# మహాశివరాత్రికి తీగలకు ఆహ్వానం

మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 04): మహేశ్వరం పట్టణంలోని శివగంగా దేవాలయంలో ఈనెల 8న జరుగు శివరాత్రి వేడుకలకు మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డిని శివగంగా ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్ ఆహ్వానం పలికారు. సీనియర్ నాయకులు మహేశ్వరం మాజీ సర్పంచ్ కూన యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ దోమ శ్రీనివాస్ రెడ్డి, శివగంగ దేవాలయం ధర్మకర్తలు రాజేష్, ఎస్ కన్నయ్య, జగన్, సాయిలు,శ్రీశైలం తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గ్రామా పంచాయతి బిల్డింగ్ పనులు త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మార్చి04)ః జిల్లాలో గ్రామా పంచాయతి బిల్డింగ్ నిర్మాణ పనులు పూర్తి చేసి గ్రామా ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ఆదేశించారు.సోమవారం ఉదయం ఆయన టెలి కాన్ఫరెన్సు ద్వారా జిల్లాలో జరిగే అభివృధి నిర్మాణ పనులలో గ్రామా పంచాయతి బిల్డింగ్ లేకుండా గ్రామా పంచాయతి ఉండకూడదని, నిర్మాణ పనులలో జాప్యం జరుగకుండా ప్రతి రోజు జరగాల్సిన పనులకు ఎన్ని మిల్లర్లు, ఎంత మంది లేబర్ ఉంటె పనులు త్వరగా పూర్తి చేయవచ్చు అనే విదంగా ముందుకెళ్ళాలని తెలిపారు.అంచనా ప్రకారం పూర్తి చేయాలని అధికారులకు ఆదేశించారు. బొంరాష్‌పేట్, కోడంగల్ మండలల్లో సిసి రోడ్ల నిర్మాణ పనులు ఎక్కడ కూడా ఆగకుండ పనులు జరగాలని, ప్రతి గ్రామ పంచాయతి బిల్డింగ్స్, స్కూల్స్ కాంపౌండ్ వాల్స్, కిచెన్ షేడ్స్ నిర్మాణ పనులు ఏవైతే ముందే ప్రారంభించి పూర్తి కాని పనులను సత్వరమే పూర్తి చేసి, పూర్తి అయిన వాటికీ తప్పని సరిగా ఎఫ్‌టిఓ జనరేట్ చేయాలనీ అధికారులకు ఆదేశించారు.

జిల్లాలో సిసి రోడ్లకు మంజూరైన నిదులతో అంచనాలను రూపొందించుకొంటూ సి సి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్దేశించిన లక్ష్యాలను పూర్తి చేయలని అధికారులకు ఆదేశించారు. సంబంధిత కాంట్రాక్టరల తో మాట్లాడి లేబర్‌ను సమీకరించి పనులు పూర్తి అయ్యేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్సులో పంచాయతీరాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌లు డిఇలు సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు

- సునీతారెడ్డి సమక్షంలో పార్టీ కండువా కప్పుకున్న సుధీర్ రెడ్డి, యంగ్ లీడర్ విష్ణు
- బీఆర్ఎస్, బీజేపీ నుంచి 200 మంది యువకులు చేరిక



కాంగ్రెస్‌లో చేరుతున్న నాయకులు.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి04)ః తాండూరు నియోజకవర్గంలోని పెద్దేముల్ మండలం గోపాల్ పూర్, నాగులపల్లి, ధింసాన్ పల్లి, ఖానాపూర్, తాండూరు మండలం ఖాంజాపూర్, యాలాల మండలం కమల్ పూర్, సంఘం ఖుర్దు నుంచి భారీగా యువత కాంగ్రెస్ లో చేరారు. సోమవారం హైదరాబాద్ లో జడ్పి చైర్ పర్సన్, చేవెళ్ల పార్లమెంట్ పరిధి కాంగ్రెస్ నాయకురాలు పట్నం సునీతామహేందర్ రెడ్డి సమక్షంలో గోపాల్ పూర్ కు చెందిన గోస్వామి సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో యంగ్ లీడర్ తాండూరు కో ఆర్డినేటర్ ఖానాపూర్ విష్ణుతో పాటు మరో 200 మంది బీఆర్ఎస్, బీజేపీ యువకులు కాంగ్రెస్ కండువా కప్పుకు న్నారు. తాము సునితమ్మకు అండగా నిలవడానికి కాంగ్రెసులో చేరినట్లు సుధీర్ రెడ్డి, విష్ణు వెల్లడించారు. ఈ సందర్భంగా సునీతారెడ్డి మాట్లాడుతూ.. యువత రాజకీయాల్లో రాణించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలు నచ్చి యువత పెద్దమొత్తంలో కాంగ్రెస్ వైపు చూస్తున్నారని అన్నారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్ పార్టీపై విసుగు చెందిన నాయకులు కార్యకర్తలు హస్తం గూటికి చేరుకుంటున్నారన్నారు. పట్నం కుటుంభం ఎల్లవేళలా యువతకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రతీ కార్యకర్త వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో సైనికుల్లా పనిచేయాలని సూచించారు. ఏ కార్యకర్త అయిన తనకు నేరుగా ఫోన్ చేసి తమ సమస్యలు చెప్పుకోవచ్చన్నారు. అంతకు ముందు ఎమ్మెల్సీ, మాజీ మంత్రి మహేందర్ రెడ్డిని సుధీరెడ్డి, విష్ణు, మన్నన్, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం గజమాలతో సునీతారెడ్డిని, యువ నాయకుడు పట్నం రినీష్ రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో యాలాల మండలం కాంగ్రెస్ నాయకుడు గాజుల మన్నన్, ఖాంజాపూర్ పూర్ మాజీ సర్పంచ్ వెంకటయ్య, సంఘం ఖుర్దు బీజేపీ నాయకుడు లక్ష్మీ కాంత్ రెడ్డి, నాగులపల్లి శ్రీనివాస్, రాములు, సంజీవ్ ముదిరాజ్, నరేష్ రెడ్డి, మహేంధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్, మత్తు పదార్థాలపై 'పేపర్ పప్పెట్ ' షో ద్వారా అవగాహన



కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 4): డ్రగ్స్, మత్తు పదార్థాలు ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధాన సమస్యగా మారి మహమ్మారిగా విస్తరిస్తుందని కొడంగల్ జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశబూలలో సోమవారం విద్యార్థులకు పేపర్ పప్పెట్ షో ద్వారా పాఠశాల డ్రాయింగ్ ఉపాధ్యాయుడు తిరుమలేశ్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నీ పాఠశాలల్లో డ్రగ్స్ నిర్మూలన కమిటీలు ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం సూచన మేరకు విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందన్నారు. తన వంతుగా విద్యార్థులకు తనదైన శైలీలో బొమ్మల ద్వారా వివరించడం జరుగుతుం దన్నారు. పల్స్ పోలియో, కరోనా, ఈచ్‌వన్, టీచ్‌వన్, మలేరియా, క్షయ వ్యాధులపై విద్యార్థులకు పప్పెట్ షో ద్వారా వివరించినట్లు తెలిపారు. క్యాన్సర్ మహమ్మారిపై కూడా అవగాహన కల్పించాలనే ఆలోచనతో ఉన్నానని తెలిపారు. డ్రగ్స్, మత్తు పదార్థాలను వినియోగించడంతో ఎన్నో అనర్థాలకు దారి తీస్తాయని, మూత్ర పిండాలు, కాలేయ సమస్యలు, గుండె, ఊపరితిత్తులు దెబ్బతింటాయన్నా రు. బీడీ, సిగరేట్, పోగాకు వాడటంతో పంటి సమస్యలు తలెత్తుతాయని, ఎముక లు గుల్లబారి విరిగిపోయే ప్రమాదం ఉంటుందని, మెదడుపై తీవ్ర ప్రభావం చూపుతుందని కార్టున్‌ల ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. చాలా మంది విద్యార్థులు ఇలాంటి అలవాట్లతో తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారన్నారు. సమాజంలో ఎవరైతే ఇలాంటి అలవాట్లకు బానిసలుగా మారితే దూరంగా ఉండాలని చెప్పే బాధ్యత ప్రతీ ఉపాధ్యాయుడిపై, విద్యార్థులపై ఉందన్నారు.

# అనుమతులు ఒకచోట ఇసుక డంపింగ్ మరొచోట వేస్తే కఠిన చర్యలు

- అక్రమ ఇసుక రావన్న చేస్తే పీడీ యాక్ట్
- ఎస్ఐ విట్టల్ రెడ్డి



డంపింగ్ చేసిన ఇసుకను పరిశీలిస్తున్న దృశ్యం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (మార్చి 04)ః ఇసుక అనుమతులు ఒక చోటుకు తీసుకొని మరొక చోటుకు తరలిస్తూ ఉన్న ఇసుక దందా చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని కరణ్ కోట్ ఎస్ఐ విట్టల్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం కరణ్ కోట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని చెన్ గేష్ పూర్ పరిధిలో ఎలాంటి అనుమతులు లేకుండా జ్యోతిరావు పూలే పాఠశాల వెనుక భాగంలో ఓ కాంపౌండ్ వాల్ నిర్మాణం కోసమై ఇసుక డంపు చేశారు. పాత తాండూర్ కాగ్న నదిలో నుండి నెహ్రూ గంజి లో ఇల్లు నిర్మాణం కోసం అని అనుమతులు తీసుకొని ఆ ఇల్లు నిర్మాణం స్థలంలో వేయకుండా అక్రమంగా వేరే ప్రదేశంలో డంపు చేసిన ఇసకను సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. తాండూర్ తాసిల్దార్ తారా సింగ్ నివేదిక అందించారు వెంటనే స్పందించిన తహసిల్దార్ ఆర్ ఐ బాలరాజ్‌తో పాటు ఎస్ఐ ఆదేశాల మేరకు ఎస్ఐ పవన్ కుమార్ చెన్ గేష్ పూర్ రోడ్డు మార్గంలోని జ్యోతిరావు పూలే వెనుక భాగంలో ఉన్న అక్రమ ఇసుక డంపులను పరిశీలించి వివరాలు సేకరించారు. డంపు చేసిన ఇసుక అనుమతులు చూపించాలని అట్టి భూమి యజమానులకు కోరారు. ఎలాంటి అనుమతులు లేకపోవడంతో 101 ట్రిప్పుల ఇసుక డంపులను సీజ్ చేశారు. ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని రెవెన్ ఇన్స్పెక్టర్ బాలరాజ్ తెలిపారు.

# వృధాగా పోతున్న మిషన్ భగీరథ నీరు

- సంబంధిత అధికారులు స్పందించాలి
- పాలేపల్లి మాజీ సర్పంచ్ యశోద తిరుపతయ్య





బుర్దమయంగా మారిన పాఠశాల ఆవరణం,ట్యాంక్ నుండి వృధాగా పోతున్న నీరు.

దోమ, మేజర్‌న్యూస్ (మార్చి 04)ః మిషన్ భగీరథ నీరు వృధాగా పోతున్న పట్టించుకునే నాధుడు కార్వయ్యారని పాలేపల్లి మాజీ సర్పంచ్ యశోద తిరుపతయ్య అన్నారు.దోమ మండల పరిధిలోని పాలేపల్లి గ్రామంలో మిషన్ భగీరథ నీరు ట్యాంకుల్లో ఎక్కించే సమయంలో ట్యాంక్ నిండి వృధాగా పాఠశాల ఆవరణలో ప్రవహించి బుర్ధమయంగా మారుతుందని ఆమె అన్నారు.వెంటనే సంబంధిత అధికారులు చొరవ తీసుకొని నీరును వృధా పోకుండా చూడాలని ఆమె కోరారు.

# సిఎం సభ స్థలం పరిశీలన



సిఎం రేవంత్ రెడ్డి సభ స్థలంను పరిశీలిస్తున్న కాంగ్రెస్ నాయకులు.

మేడ్చల్, మేజర్ న్యూస్ః ఈ నెల 9 న మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని కండ్లకోయలో ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించనున్న ఐటీ కారిడార్ సభకు సంబంధించిన స్థలాన్ని సోమవారం మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ అధ్వర్యంలో పరిశీలిం చారు. ఈ కార్యక్రమంలో ,మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే మలిపెద్ది సుధీర్ రెడ్డి, జెడ్పి చైర్మన్ మలిపెద్ది శరత్ చంద్రారెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఇంచార్జి హనుమంత్ రెడ్డి,కూకట్ పల్లి నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, నర్సారెడ్డి భూపతి రెడ్డి, జోష్న శివ రెడ్డి, సరిత వెంకటేష, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్వామివారి సేవల్లో మాజీ మంత్రి బాబుమోహన్



చీర్యాల్ ఆలయం స్వామివారి సేవల్లో మాజీ మంత్రి బాబుమోహన్.

కీసర,మేజర్‌న్యూస్ః శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారిని, శివాలయంలో స్వామి వారికి మాజీ మంత్రి, సినీనటుడు బాబు మోహన్ దర్శించుకొని రుద్రాభిషేకం నిర్వహించారు. సోమవారం స్వామివారి దర్శనానికి విచ్చేసిన బాబుమోహన్‌కు ఆలయ ఫౌండర్ - చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ వేద పండితులతో కలిసి పూర్ణకుంభంతో స్వాగతం పలికి స్వామివారి దర్శనం అనంతరం స్వామివారి శేష వస్త్రాలు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారి ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీ హరి పాల్గొన్నారు.

# మంచి చేయాలన్న సంకల్పంతో సేవలందిస్తున్నాం

**- తక్కువ ఫీజుతో ఆధుని వైద్యం అందజేస్తున్నాం**

**- బుగ్గారెడ్డి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి**



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (మార్చి 04) : తమకు జన్మనిచ్చిన ప్రాంతానికి ఏదైనా మంచి చేయాలన్న మనస్థత్వంతో ఆస్పత్రిని ఏర్పాటు చేసి ప్రజలకు సేవలందిస్తున్నామని బుగ్గారెడ్డి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్‌రెడ్డి అన్నారు. గత రెండు రోజుల క్రితం నాగేశ్వరరావు అనే వ్యక్తి మృతి చెందడంతో సోమవారం ఆస్పత్రిలో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు. కొందరు ఆస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం, అధిక ఫీజులు అంటూ తప్పుడు ప్రచారం చేస్తున్నారని, నిజానికి తాము తక్కువ ఫీజుతో ఆధునిక వైద్యం అందజేస్తున్నామన్నారు. తమ తాతగారి పేరున బుగ్గారెడ్డి ఆస్పత్రిని ఏర్పాటు చేశామని, తామ ఆస్తులు తరతరాలు కూర్చోని తిన్నా తరగవన్నారు. సేవ చేసే తమలాంటి వ్యక్తులపై తప్పుడు ప్రచారం చేసి మనస్సును గాయపరచవద్దన్నారు. షాద్‌నగర్ ప్రాంత ప్రజలకు మెరుగైన, నాణ్యమైన వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఆస్పత్రిని ఏర్పాటు చేశామన్నారు. ఫిబ్రవరి 28న ఆస్పత్రిలో చేరిన నాగేశ్వరరావు నాలుగు రోజులపాటు వెంటిలేటర్‌పై పెట్టి వైద్య సేవలు అందజేశామన్నారు. పరిస్థితి విషమంగా ఉండడంతో కుటుంబ సభ్యులకు తెలిపామని, వారి ఆర్థిక పరిస్థితిని గ్రహించి తమకు తెలిసిన ఫౌండేషన్ ద్వారా వైద్యం అందించేందుకు సహాయం చేశామన్నారు. వారు అక్కడకు వెళ్లేందుకు సిద్ధమవుతున్న సమయంలో నాగేశ్వరరావు మృతి చెందారని, ఇందులో తమ తప్పిందం లేదన్నారు. ఆస్పత్రిని ప్రారంభించిన కొద్ది రోజుల్లోనే 50మందికిపైగా సర్జరీలు చేశామని, 98శాతం రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. ఈ సమావేశంలో వైద్యులు గౌతమ్, ఫైజాన్, సిబ్బంది పాల్గొన్నారు.

## పెరుగుతున్న నేరాల అదుపుకు సీసీ కెమెరాలు ఎంతో ఉపయుక్తం : కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 04) : పెరుగుతున్న నేరాలను అదుపు చేయాలంటే సీసీ కెమరాల ఏర్పాటు ఎంతో ఉపయోగపడుతుందని నార్సింగి మున్సిపాలిటీ 17 వ వార్డు కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ఈ మేరకు ఆమె సోమవారం మాట్లాడుతూ.. చిన్న పెద్ద నగరాలు, గ్రామాల్లో దొంగతనాలు నేరాలు అధికమయ్యాయని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రజలకు బస్తీల్లో ప్రజల సౌకర్యం కోసం రూ.5 లక్షల మున్సిపల్ ఫండ్ నుంచి 17 వ వార్డులో 22 సీసీ కెమెరాలు మంజూరు చేయించడం జరిగిందన్నారు. వీధుల్లో, బస్తీల్లో సీసీ కమెరా ద్వారా నేరస్తులను తొందరగా పట్టుకోవచ్చని చిన్న పిల్లలను కిడ్నాప్ చేయడం, మహిళల మెడలో నుంచి గొలుసులు దొంగతనం చేయడం, సీసీ కెమెరాల ద్వారా తొందరగా నేరస్తులను పట్టుకోవచ్చన్నారు. ప్రజల భద్రత, వివిధ విభాగాల మధ్య సమన్వయాన్ని నిర్ధారించుకోవడమే లక్ష్యం సీసీ కెమెరాలుఏర్పాటు చేయడం జరిగిందని వివరించారు. ఈ కార్యక్రమంలో హీనా కరీం, విజయరాజ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## హ్యాండ్లూమ్ టెక్నాలజీ మంజూరుపై హర్షం

**సీఎం చిత్రపటానికి పాలాభిషేకం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్04):ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషితో కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి రాష్టానికి ఇండియాన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీని మంజూరు చేయించడం పై కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ప్రముఖ ఇండియన్ ఇన్సిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ సంస్థ రాష్ట్రానికి మంజూరు కావడం ద్వారా తెలంగాణ విద్యార్థులు ఇతర రాష్ట్రాలకు వెళ్లకుండా మన రాష్ట్రంలోనే టెక్స్టైల్, టెక్నాలజీ రంగానికి సంబంధించిన కోర్సులను చేయడానికి వీలుగా ఉంటుందని అన్నారు. ఈ సందర్భంగా గూడూరు శ్రీనివాస్ నేత ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం తరఫున సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగిందని కాంగ్రెస్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో చేనేత విభాగం స్టేట్ జనరల్ సెక్రెటరీ అంకం శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షుడు మస్న రవికుమార్,పున్న రామలింగం, పీర్ల పురుషోత్తం, మచ్చ వరలక్ష్మి, సత్య సాయిబాబు, సంగారెడ్డి అధ్యక్షుడు బాలే ప్రవీణ్, దత్తాత్రేయ నగర్ డివిజన్ కంటెస్టెడ్ కార్పొరేటర్ ఆలే నరేందర్, మస్నా అశోక్, కర్నాటి లింగయ్య, మస్నా మురళీధర్, వంశీ,ప్రణీత్ తదితరులు పాల్గొన్నారు.

## బాలాపూర్ శివాలయంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 04): బడంగ్పేట్ మునిసిపల్ కార్పొరేషన్ బాలాపూర్ లోని శివాలయంలో నూతన కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. బడంగ్ పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామం శివాలయంలో నూతన కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి బి ఎం సి మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి పాల్గొని నూతన ఆలయ కమిటీ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో వంగేటి ప్రభాకర్ రెడ్డి, బిఎంసి కార్పొరేటర్లు బండారి మనోహర్, నేనావత్ బాలు నాయక్, బి ఎం సి కాంగ్రెస్ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, ఎర్ర జైహింద్, బాలింగాని జంగయ్య, నూతన కమిటీ సభ్యులు చైర్మన్ టేకుల శశిధర్ రెడ్డి, డైరెక్టర్లు ఇక్కే మాధవి శ్రీనివాస్, కళ్లెం శ్రీధర్ రెడ్డి, కోలన్ శ్రీనివాసరెడ్డి, పగడాల ఉమేష్, నాయకులు పన్నాల రాజేందర్రెడ్డి, టేకుల సుధాకర్ రెడ్డి, నరహరి గౌడ్, గండికోట యాదయ్య, లింగం జీ వెంకటాచారి, ఆలయ పూజారి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాదరణ ఉన్న కేఎల్‌ఆర్‌ను చేవెళ్ల నుంచి బరిలో దింపాలి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్04): నిరంతరం ప్రజల కోసం పరితపించే నాయకుడు కిచ్చనగారి లక్ష్మారెడ్డికి చేవెళ్ల లోక్‌సభ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో దింపాలని జల్‌పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ తయ్యాబ్ దయని డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎలాంటి స్వార్థం లేకుండా మహేశ్వరం నియోజకవర్గంలోనే కాకుండా ఇతర ప్రాంతాల్లోనూ నిరుద్యోగుల కోసం ఎన్నో పరిశ్రమలు స్థాపించి ఉద్యోగాలు కల్పించారన్నారు. కాలనీలు, బస్తీలలో పేదల ప్రజల దాహార్తి తిర్చేందుకు ఉచితంగా బోర్లు వేయించారని, లీడ్ ఇండియా సంస్థ స్థానించి ఎంతో మందికి ఉపాధి కల్పించి వారి కుటుంబాలకు పెద్ద దిక్కుగా నిలుస్తున్న కేఎల్‌ఆర్‌ను చేవెళ్ల నుంచి బరిలో దింపితే భారీ మెజార్టీతో ఆయన గెలుపునకు పాటు పడుతామన్నారు. చేవెళ్ల టికెట్ కేటాయించేలా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలకు ఫాక్స్ ద్వారా విజ్ఞప్తి చేశామన్నారు.

## మణికొండలో చలివేంద్రాలు ఏర్పాటు



మణికొండ, మేజర్ న్యూస్ (మార్చి 4)ః రానున్న ఎండాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని చలివేంద్రాలు ఏర్పాటుచేస్తున్నట్లు అందె లక్ష్మణ్‌రావు అన్నారు. మణికొండ మున్సిపల్‌లోని వీఆర్‌ఫర్‌యు సహయోగ్ చారిటబుల్ ట్రస్టు వారి ఆద్వర్యంలో మున్సిపల్‌లోని శివాలయం నెక్నాంపూర్, అల్కాపూర్ రోడ్ నెబంర్ 14, సెక్రటేరియట్ కాలనీ, ఫ్రెండ్స్ కాలనీ, నరసింహ స్వామి గుడి వద్ద తో పాటు తదితర కాలనీలలో చల్లని మంచినీరు ఏర్పాటుచేస్తామని ట్రస్టు మేనేజింగ్ ట్రస్టి అందె లక్ష్మణ్‌రావు, దీలిప్ కక్కడ తెలిపారు. అనంతరం మణికొండ మున్సిపల్ కమిషన ర్ ప్రదీప్‌కుమర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి ఆదివారం ట్రస్టు ఆద్వర్యంలో చేపట్టిన మెగా హెల్త్ క్యాంపుకు సహకరించినందుకు కమిషనర్‌కి శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

## మృతుని కుటుంబాన్ని పరమార్శించిన డోకూరి ప్రభాకర్‌రెడ్డి



తలకొండపల్లి, మేజర్‌న్యూస్ (మార్చి 04) : మండల పరిదిలోని జూలపల్లి గ్రామంలో మల్లేష్ అనే వ్యక్తి అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. జూలపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు బద్ర మోని రమేష్ ద్వారా విష యం తెలుసుకున్న తల కొండపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు డోకూరి ప్రభాకర్ రెడ్డి మృతుడు మల్లేష్ దహన సంస్కారాల ఖర్చుల నిమిత్తం తన వంతు సహకారంగా 3వేల రూపాయలు ఆర్థిక సహాయం మృతుని తల్లి లక్ష్మమ్మకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు బద్రమోని రమేష్, మాజీ ఎంపీటీసీ శ్రీను, గొల్ల పర్వతాలు, మర్చల శ్రీను, నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు విద్యతోపాటు సంస్కృతి సంప్రదాయాలు తెలియజేయాలి

**నారాయణ స్కూల్‌లో ఘనంగా ఈ కిడ్స్ ఫెయిర్**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్04):నారాయణ ఐఐటి ఒలింపియాడ్ స్కూల్ లో ఈ కిడ్స్ అకాడమిక్ ఫెయిర్ ను సోమవారం ఘనంగా నిర్వహించారు.అకాడమిక్ ఫెయిర్ లో భాగంగా ఈ కిడ్స్ విద్యార్థులు ప్రదర్శించిన బాలరామాయణం అతిథులను,విద్యార్థులను ఎంతగానో అలరించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డీజీఎం గోపాల్ రెడ్డి,ఏజీఎం రవీంద్రబాబు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాబ్జి మాట్లాడుతూ. ఈ కిడ్స్ చిన్నారులు బాల రామాయణాన్ని కళ్లకు కట్టినట్లుగా ప్రదర్శించారని విద్యార్థులను ప్రశంసించారు. ఇలాంటి విద్యా, వైజ్ఞానిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా బాల్యం నుండే విద్యార్థుల్లో విద్యతోపాటు,మన సంస్కృతి, సంప్రదాయాలు, ఆధ్యాత్మిక విషయాలు, పురాణహితిహాసాలలోని నైతిక విలువల గురించి లేత మనసుల్లో హత్తుకపోతాయన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్అండ్ శివరంజని,సునీత, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్స్ మనోహర్ రెడ్డి, వాణి,స్వప్న, ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# రబీ సీజన్‌కి ప్రణాళికను సిద్ధం చేయాలి

## • జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్


సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 04)ః రబి సీజన్‌కి సంబంధించి ముందస్తు ప్రణాళిక తయారు చేయాలని అధికారులకు అదనపు కలెక్టర్ రెవెన్యూ లింగ్యా నాయక్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం సాయంత్రం తన ఛాంబర్ లో డి ఎం సివిల్ సప్లై, డి ఎస్ ఓ,వ్యవసాయ శాఖ, లీడ్ బ్యాంక్ మేనేజర్,డిఆర్డిఓ జిల్లా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జిల్లా లో 7,700 ఎకరాలలో వరి ధాన్యం పండించారని, ఇందులో 119350 ఎం ఐ ఎస్ వరి ధాన్యము ప్యాడిపర్చేస్ సెంటర్లో కి వస్తుందని అంచనా వేయడం జరిగిందని అన్నారు. అందరు అధికారులు సమన్వయము తో చర్చించి 126 ప్యాడి ప్రోక్యూర్ మెంట్ సెంటర్లను ఓపెన్ చేయాలని అధికారులకు ఆదేశించారు.

సెంటర్‌లలో అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవాలని, సరిపడు గన్ని బ్యాగులు ఏర్పాటు చేసుకోవాలని, పిపిసిలలో కావలసిన అన్ని రకముల ఎక్విప్మెంట్ ఏర్పాటు చేసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రైతులకు రైతులకుఎలాంటిఇబ్బంది ల్ కలుగకుండా వారు పండించిన దాన్యమునకు ఎం ఎస్ పి రేటు ఎం ఎస్ పి వచ్చే విధంగా ఎంఎస్పి వచ్చే విధంగా అన్ని చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. మద్దతు ధర గ్రేడ్ ఏ రకము 2203/–కామన్ రకము 2083/–ఉంటుందని అన్నారు.అనంతరం ఖరీఫ్ 2023 –24 సి ఎమ్ ఆర్ డెలివరీ గురించి రైస్ మిలర్లతో సమావేశం నిర్వహించారు. అందరూ రైస్ మిల్లర్లు ఖరీఫ్నుకు సంబంధించి సి ఎం ఆర్ రైసును వెంటనే ఎఫ్ సి ఐ కు డెలివరీ చేయవలసింది గా మిల్లర్లకు ఆదేశించారు.సమావేశంలో డిఎస్ఓ రాజేశ్వర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

## కొడంగల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవగాహన సదస్సు


రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్న హెడ్‌కానిస్టేబుల్ శివరాములుగౌడ్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 4): విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలని కొడంగల్ పోలీస్‌స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ శివరాములు గౌడ్ అన్నారు. ఎస్సై భరత్‌రెడ్డి ఆదేశానుసారం సోమవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని తెలిపారు. రోడ్డుపై ప్రయాణించే సమయంలో భద్రంగా ఉంటూ జాగ్రత్తలు పాటిస్తూ ముందుకు వెళ్లాలన్నారు. ప్రయాణ సమయంలో మనం తీసుకునే ముందస్తు జాగ్రత్తలు ప్రమాదాల బారిన పడకుండా చేస్తాయన్నారు. మైనర్‌లు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరం అవుతుందని, అధిక వేగంతో వాహనాలు నడపొద్దు అన్నారు. తప్పుడు మార్గంలో వాహనాలు నడపరాదని, రోడ్డుపై ఎక్కడపడితే అక్కడ వాహనాలను పార్కింగ్ చేయరాదన్నారు. ట్రిపుల్ రైడింగ్ చేయడం నేరమని, బైక్ రేసింగ్‌లు శ్రేయస్కరం కాదన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపవద్దని, ప్రయాణ సమయంలో సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలన్నారు. వాహన సామర్థ్యాన్ని మించి వస్తు, ప్రజా రవాణా చేయొద్దు అన్నారు. వాహనాలకు సంబంధించిన అన్నీ పత్రాలు కలిగి ఉండాలన్నారు. ట్రాఫిక్ నిబంధనల మేరకే వాహనాలను నడపాలని, హెచ్చరిక బోర్డులు, సూచిక బోర్డులను అనుసరించాలని తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించి వాహనాలు నడిపితే చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.రాజారాం, అధ్యాపకులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.


హెడ్ కానిస్టేబుల్ శివరాములుగౌడ్‌ను సన్మానిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ జే.రాజారాం

# ఓవర్లోడ్ లారీలను నిలిపివేయండి

- లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులు
- కరన్‌కోట్ ఎస్ఐ విఠల్ రెడ్డికి విజ్ఞప్తి
- ట్రాన్స్‌ఫోర్ట్, ట్రెడర్స్ యజమానులు సహకరించాలి
- బయటి లారీతో స్థానిక లారీలకు ఇబ్బందులు





తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 04)ః తాండూరు ప్రాంతాంలో ఓవర్లోడ్ లారీలను నిలిపివేయాలని తాండూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ గని, కార్యదర్శి అబ్దుల షా కూర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని గౌతపూర్ శివారులో ఉన్న కరన్ కోట్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ విఠల్ రెడ్డిని కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నర్సిములు ఆధ్వర్యంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు కలిసారు. తాండూరులో సిమెంట్ ఫ్యాక్టరీల నుంచి ఓవర్లోడ్ను అరికట్టా లని కోరారు. అనంతరం మీడియా సమావేశంలో మాటాడుతూ..... తాండూరు పట్టణంలో 500 లారీలు ఉన్నా యని అన్నారు. వివిధ రాష్ట్రాల నుంచి వస్తున్న లారీల్లో ఓవర్లోడ్తో సిమెంట్, నాపరాతి రాయి తరలి వేళ్లడం తో స్థానికంగా ఉన్న లారీలకు కిరాయిలు రావడం లేదన్నారు. దీంతో తాండూరు ప్రాంతాంలో ఉన్న లారీ యజమానులు ఆర్థికంగా దెబ్బతింటున్నారని అవేదన వ్యక్తం చేశారు. తాండూరు లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యుల కోరిక మేరకు మార్చి 1వ తేదీ నుంచి తాండూ రులో ఓవర్లోడ్ లారీలను అరికట్టాలని తీర్మాణం చేసినట్లు చెప్పారు. బయటి లారీల్లో ఓవర్ లోడ్ వలన స్థాని కం గా ఉన్న లారీలకు అన్యాయం జరుగుతుందని అన్నారు.ఓవర్ లోడ్ అరికట్టాలని తాండూరులో ఉన్న ఐదు సిమె ంట్ ఫ్యాక్టరీల యజమానులకు లేఖలు కూడా రాశామ న్నారు. ఓవర్ లోడ్ లారీలు అరికట్టాలని ఎస్పీతో పాటు ఆర్టీవో అధికారులకు కూడా చెప్పామని చెప్పారు. ఈ కార్యక్రమంలో లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అబ్దుల్ గని, కార్యదర్శి అబ్దుల్ షకూర్, జనరల్ సెక్రెటరీ అఫ్రోజ్ ఖాన్, ట్రెజరీ విజయ్యు ఉన్నారు.

**ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లాం.**

**మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు పట్లోళ్ల నర్సిములు**

తాండూరులో లారీ ఓనర్స్ సమస్యలపై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లానని మాజీ ప్రణాళిక సంఘం సభ్యులు, కాంగ్రెస్ సీనియర్ నాయ కులు పట్లోళ్ల నర్సిములు అన్నారు. సోమవారం లారీ అసోసియేషన్కు మద్దతు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... సిమెంట్ ఫ్యాక్టరీల యజమానులు స్థాని కంగా ఉన్న లారీలకు సిమెంట్ సరఫరా ఇవ్వకుండా కుట్ర చేస్తున్నారు. ఓవర్లోడ్తో తాండూరులో ఉన్న రోడ్లు గుంతలమయమైతున్నాయని చెప్పారు. ఓవర్ లోడ్ లారీ లను అరికట్టాలని ఎమ్మెల్యేతో పాటు ఆర్టీఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లి నట్లు నర్సిములు చెప్పారు. లారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రతినిధులకు అండగా ఉంటామని అన్నారు. ఓవర్ లోడ్‌తో వెళ్తున్న లారీలను లారీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు అడ్డుకోని కరన్కోట్ పోలీసులకు అప్పగించారు.

# నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలు

## మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్


అప్పుడే పుట్టిన బిడ్డకు పోలియో చుక్కలు వేస్తున్న కౌన్సిలర్ శంకర్‌నాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (మార్చి 4): పిల్లల నిండు జీవితానికి రెండు పోలియో చుక్కలను తల్లిదండ్రులు తప్పనిసరిగా వేయించాలని కొడంగల్ మున్సిపల్ 3వ వార్డు కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. పల్స్ పోలియో కార్యక్రమంలో భాగంగా సోమవారం మున్సిపల్ పరిధిలోని పాత కొడంగల్ తండా లో అప్పుడే పుట్టిన బిడ్డకు పోలియో చుక్కలు వేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్త రాధమ్మ, పాత కొడంగల్ అంగన్‌వాడీ టీచర్ రమాదేవి పాల్గొన్నారు.

# క్విజ్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన

## అంతారం పాఠశాల విద్యార్థులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 04)ః తెలంగాణ శిక్షణ ఫౌండేషన్ ది హాండ్స్ ఫౌండేషన్, విద్యాశాఖ ఆధ్వర్యంలో కుల్కచర్ల మండల పరిధిలోని పుట్టాపహాడ్ కాంప్లెక్స్‌లోని ఏడు ప్రాథమిక పాఠశాలల విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు.క్విజ్ పోటీలను ఐదు రౌండ్లలో నిర్వహించగా ప్రథమ బహుమతిని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రాథమికోన్నత పాఠశాల అంతారం విద్యార్థులు గెలుచుకోవడం జరిగిందని,అదే విధంగా పాఠశాల మండల స్థాయి క్విజ్ కాంపిటీషన్స్ కి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు హన్మంతు నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన కుల్కచర్ల మండల విద్యాశాఖాధికారి హబీబ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలని విద్యార్థులకు కావాల్సిన సలహా సూచనలను తెలియజేసి విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పుట్టాపహాడ్ కాంప్లెక్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీశైలం,వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు శిక్షణ ఫౌండేషన్ జిల్లా సీనియర్ మెంటర్లు నాగరాజు, రాములు, మెంటర్లు నవీన్, చెన్నకేశవులు, రమేష్, పరిగి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్యా ముదిరాజ్


సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మార్చి 04)ః గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జంగయ్య ముదిరాజ్ అన్నారు. సోమవారం కుల్కచర్ల మండలం పరిధిలోని పిరంపల్లి గ్రామంలో 4లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా సిసి రోడ్ పనులు ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ... ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మురళీకృష్ణ, బక్కని శ్రీను, నాగరాజు, బక్కని నర్సింలు, జంబు మొగులయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నిర్ణీత గడువులోగా ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు పరిష్కరం కావాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి



వికారాబాద్ ఎంఆర్ఓ కార్యాలయంలో దరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ నారాయణ రెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(మార్చి04)ఃనిర్ణీత గడువు లోపు ధరణి పోర్టల్ లో పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9 వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ ద్వారా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు.సోమవారం వికారాబాద్ జిల్లా మండల తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధరణి కి సంబంధించి పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను ఆర్ ఎస్ ఆర్ ప్రకారం సత్వరమే పరిష్కరించాలని అన్నారు. రి సర్వే సెటిల్మెంట్ రిజిస్టర్ ప్రకారం సర్వే నెంబర్ వారిగా గ్రామా పంచాయతి బోర్డ్ పై డిస్ప్లే చేయాలన్నారు. ఎన్ని దరకాస్తు లు పెండింగ్ ఉన్నవి, ఇప్పటి వరకు ఎన్ని పూర్తి చేశారు.రీ సర్వ్ సెటిల్మెంట్ రిజిస్టర్ ప్రకారం చెక్ చేసుకోవాలని, ఆన్ లైన్ లో ఉండే పహని ప్రకారం చెక్ చేసి రిజెక్ట్ చేయాల్సి వస్తే కచ్చితమైన కారణాలు ఉండాలన్నారు. గడువు లోపల పెండింగ్ ఉన్న సమస్యలను పరిష్కరించాలని అన్నారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ వెరిఫికేషన్ చేసి ఆన్లైన్ లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. చాల జాగ్రత్తగా వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్ ను పూర్తీ చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ లక్ష్మినారాయణ , ధరణి ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

# చదువుకుంటారు... పాఠశాల ఏర్పాటు చేయండి సారూ!

## జీజుప్రజావాణిలో బిఎస్పీ నేతలతో కలిసి వినతి సమర్పించిన జెఎన్ఎన్ఎంయూ కాలనివాసులు



ప్రజావాణిలో పాఠశాల ఏర్పాటు చేయాలంటూ వినతి సమర్పిస్తున్న దృశ్యం.

కీసర,మేజర్‌న్యూస్ఃచదువుకోవాలని ఉన్న పాఠశాల లేకపోవడంతో తమ బిడ్డలు తప్పుదోవపడుతున్నారని రాంపల్లి దాయర జెఎన్ఎన్ఎంయు కాలనిలో ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు చేయాలంటూ జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రజావాణిలో కాలనివాసులు వినతి సమర్పించారు.

బిఎస్‌పి మేడ్చల్ అసెంబ్లీ అధ్యక్షులు చీర్యాల జంగయ్య ఆధ్వర్యంలో కాలనీవాసులు ప్రజావాణిలో అధికారులకు తమ గోడును వెలబోసుకున్నారు. కీసర మండలం లోని రాంపల్లి దాయర గ్రామపంచాయతి పరిధిలోని జెఎన్ఎన్ఎంయూఆర్ కాలనీలో ప్రాథమిక పాఠశాల లేదని తాము 13 సంవత్సరాల నుండి ఇక్కడే నివాసం ఉంటున్నామని తెలియజేశారు. ఆర్థికంగా తమ కుటుంబాలు లేవని ప్రైవేటు బడులకు పంపే స్థాయి లేకపోవడంతో తమ బిడ్డలు చదువుకు దూరం అవుతున్నారని వాపోయ్యారు. ఇప్పటికైనా పాఠశాలను ఏర్పాటు చెయ్యాలని, నిరంతరం ప్రజల కోసం పనిచేసే ఏకైక పార్టీ బిఎస్‌పి అని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కార్యదర్శి మాస్కె హనుమంతరావు, మహిళా కన్వీనర్ కళ, సుజాత, తులసిలుత పాల్గొన్నారు.

# అక్రమ నీటి ప్లాంట్‌ను సీజ్ చేయాలి

- మా కాలనీలో భూగర్భ జలాలు అడుగంటి పోయాయని ప్రజావాణిలో పిర్యాదు



అపరిశుభ్రంగా ఉన్న వాటర్ బాటిల్స్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(మార్చి 04)ః అక్రమ నీటి ప్లాంట్ ను సీజ్ చేయాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రజావాణి లో పిర్యాదు చేశారు. సోమవారంని బంధనలు పాటించకుండా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్ ను సీజ్ చేయాలని హరిత ఎన్ క్లేవ్ కల్చరల్ అసోసియేషన్ ప్రతినిధులు ఫిర్యాదు చేశారు. అల్వాల్ మండలం, కనజిగూడ రెవెన్యూ (గ్రీన్ ఫీల్డ్స్ కాలనీ) సర్వేనెంబర్ 374 లోని ప్లాట్ నెంబర్ 366 లో పి.ఎన్.గోవర్ధన్ అలియాస్ గోపాల్ అనే వ్యక్తి అక్రమంగా నీటి ప్లాంట్ ను నడుపుతున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒకే ప్లాట్ లో అక్రమంగా మూడు పవర్ బోర్ వేల్స్ వేయడం వల్ల గ్రౌండ్ వాటర్ అడుగంటుతుందన్నారు. సమీప ప్రాంత ప్రజలు తమ అవసరాల కోసం బోర్ వేల్స్ ను వేయించినా.. నీళ్లు రావడం లేదని ఆవేదన వ్యక్తంచేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇకపోతే వాటర్ ప్లాంట్ కు ఎలాంటి అనుమతులు లేవని, బ్యూర్ ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్), పొల్యూషన్, ఫుడ్ సెక్యూరిటీ విభాగాల నుంచి ఎన్వోసీ సర్టిఫికేట్లు ప్లాంట్ నిర్వహకుడు తీసుకోలేదన్నారు. ఈ విషయమై అల్వాల్ తహసీల్దార్, మున్సిపల్ అధికారులకు సైతం ఫిర్యాదు చేసినట్లు అసోసియేషన్ అధ్యక్షుడు సంతోష్ తెలిపారు.అయినా రెవెన్యూ, మున్సిపల్ విభాగం అక్రమ ప్లాంట్ ను సీజ్ చేసేందుకు జంకుతుతున్నారని వాపోయాడు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి అక్రమంగా, అపరిశుభ్రంగా ,నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న వాటర్ ప్లాంట్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కాలనీ వాసులు పేర్కొన్నారు.

# వాటర్ స్పోర్ట్స్ అకాడమీలోకి ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానం

## జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ అధికారి. వినోద్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 04)ః గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యములో విద్యా సంవత్సరం 2024-25లో బాల బాలికల కోసం బోయినపల్లిలో వాటర్ స్పోర్ట్స్ అకాడమిని ప్రారంభించారని, ఇందులో కాయాకింగ్, కెనోయిలింగ్, సెయిలింగ్ మొదలైన వాటర్ స్పోర్ట్స్ యందు గిరిజన బాల బాలికలకు శిక్షణ ఇవ్వడము జరుగుతుందని, ఈ పాఠశాలలో 5వ తరగతిలోకి ప్రవేశానికి విద్యార్థినీ, విద్యార్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు మేడ్చల్ జిల్లా గిరిజన అభివృద్ధి శాఖ అధికారి జి. వినోద్ కుమార్ తెలిపారు. సోమవారం ఆయన ఈ మేరకు పత్రికా ప్రకటన విడుదల చేస్తూ, విద్యార్థిని, విద్యార్థుల ఎత్తు, బరువు, స్టాండింగ్ బ్రాడ్ జంప్, వర్టికల్ జంప్, మెడిసిన్ బాల్ త్రో, 30మీ. ఫ్లయింగ్ స్టార్ట్, ఫ్లెక్సిబిలిటీ టెస్ట్ 800మీ పరుగు పందెం పోటీలు నిర్వహించి, ప్రతిభ



ఆధారంగా 5వ తరగతిలో (ఇంగ్లీష్ మీడియం) లో చేర్చుకుంటార న్నారు. ఇందులో 10 మంది బాలికలకు, 10 మంది బాలురకు అవకాశం కల్పిస్తారన్నారు.ఈ వాటర్ స్పోర్ట్స్ పాఠశాలలో శిక్షణ పొందే గిరిజన బాల బాలికలకు ప్రత్యేకమైన ఆహారం, వసతి, స్పోర్ట్స్ దుస్తులు, షూష్, ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందని, ఆసక్తి కలిగిన బాల బాలికలు 2024 ఆగస్ట్ ఫస్ట్ నాటికీ 9 నుండి 11 సంవత్సరములలోపు వయసు కలిగి యుందాలన్నారు. ప్రస్తుతము 4వ తరగతి చదువుతున్న బాలబాలికలు, రెండు (02) పాస్ పోర్టు సైజు ఫోటోలు, బోనఫైడ్, ఆధార్ కార్డు జిరాక్స్ సర్టిఫికెట్లతో ఈ నెల 12 లోగా జిల్లా గిరిజన అభివృద్ధి కార్యాలయంలో నిర్ణీత నమూనాలో దరఖాస్తు చేసుకోవాలని వినోద్ కుమార్ తెలిపారు.

# తీగల కృష్ణారెడ్డితో మాజీ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి సుదీర్ఘ చర్చలు



బాలాపూర్ మేజర్ న్యూస్( మార్చి 04): మహేశ్వర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డితో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర మాజీ మంత్రి ఎమ్మెల్సీ పట్నం మహేందర్రెడ్డి లతో నియోజకవర్గం అభివృద్ధి కోసం రానున్న పార్లమెంటు ఎన్నికలలో చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు లక్ష్యంగా చర్చలు జరిపారు. మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ తీగల అనిత హరినాద్ రెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం సీనియర్ నాయకులు బేరా బాలకృష్ణ, ఆకుల అరవింద్ కుమార్, సరికొండ మల్లేష్, చప్పిడి సంతోష్ రెడ్డి, కుంచా నాగేందర్ గౌడ్, సదానందం గౌడ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# చేనేత సాంకేతిక విద్య సంస్థను మంజూరు చేయించడం అభినందనీయం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మార్చి 04) : తెలంగాణ రాష్ట్రానికి ఐఐహెచ్‌టీ చేనేత సాంకేతిక విద్య సంస్థను కేంద్ర ప్రభుత్వంతో మంజూరు చేయించిన సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి గాంధీభవన్‌లో క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశంలో ఎక్కడ లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో చేనేత సాంకేతిక విద్యా సంస్థలు కేంద్ర ప్రభుత్వ ప్రభుత్వంతో రాష్ట్ర ముఖ్యమంత్రి మంజూరు చేయించడం హర్షించదగ్గ విషయమని అన్నారు. ఈ విద్యా సంస్థ ద్వారా ఎంతో మంది ఉపయోగపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ చేనేత విభాగం నాయకులు అంకం శ్రీనివాస్, మన్నె రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



తుక్కుగూడ పాఠశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం

మహేశ్వరం, మేజర్ న్యూస్ (మార్చి 04): తుక్కుగూడ మున్సిపాలిటీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1998-99 బ్యాచ్‌కు చెందిన పదో తరగతి విద్యార్థులు ఆదివారం ఒకేచోట కలుసుకున్నారు. ఎస్ఆర్ఆర్ బాంకెట్ హాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యాబుద్దులు నేర్పిన గురువులను, తోటి మిత్రులనున ఆత్మీయంగా పలకరించి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ రెడ్డి, భాస్కర్, విటల్ రావు ,శ్రీనివాస్ రెడ్డి, విజయలక్ష్మి, కుమారి, లత శ్రీ, పార్వతమ్మ లను శాలువా, మెమోంటోలతో సన్మానించారు. డెబ్బై మంది పూర్వ విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుక్కుగూడ మాజీ సర్పంచ్ దేవరాయ సుధాకర్, మున్సిపాలిటీ 13వ వాడు కౌన్సిలర్ సప్పిడి లావణ్య రాజు ఉపాధ్యాయులను ప్రత్యేకంగా శాల్వాలతో సన్మానించి గౌరవించారు.

# భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవం

- రైతులను ఆదుకోవడమే సంఘం ముఖ్య ఉద్దేశం
- కిసాన్ సంఘ్ రాష్ట్ర కార్యదర్శి బౌరం పేట మల్లా రెడ్డి



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 04) : రైతులను ఆదుకోవాడమే భారతీయ కిసాన్ సంఘ్ ముఖ్య ఉద్దేశ్యం అని సంఘ్ రాష్ట్ర కార్యదర్శి బౌరం పేట మల్లా రెడ్డి అన్నారు.సోమవారం భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావ దినోత్సవంలో భాగంగా శామీర్‌పేట మండలం, బాబా గూడ గ్రామంలో జెండా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కార్యదర్శి బౌరంపేట మల్లారెడ్డికి ఘనంగా స్వాగతం పలికారు మండల రైతులు,అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతీయ కిసాన్ సంఘ్ ఉత్తర భారత దేశంలో ప్రభుత్వాలను శాసించే స్థాయిలో ఉందన్నారు. దక్షిణ భారతదేశంలో కూడా భారతీయ కిసాన్ సంఘ్ గ్రామ గ్రామాన విస్తరించాలని అందుకు మనమందరం కృషి కృషి చేయాలన్నారు. రైతుకు ఏ కష్టం వచ్చినా భారతీయ కిసాన్ సంఘ్ ముందు వరుసలో ఉంటుందని తెలిపారు. రైతులను కాపాడుకుని ముందు తరాలకు మంచి దారులు వేయాలని అందుకోసం మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొకట్ల సురేందర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పి సుదర్శన్ రెడ్డి, జిల్లా కోశాధికారి ఏ వెంకట్ రెడ్డి, సీనియర్ భారతీయ కిసాన్ సంఘ్ సభ్యులు ఎస్ ప్రభాకర్ రెడ్డి ఇతర జిల్లా కార్యకారిని, మండల బాధ్యులు ఇతర రైతులు పాల్గొని విజయవంతం చేయడం జరిగింది.

# వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాలి

ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 04): వినియోగదారుల హక్కులపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని ఏ యూ విద్యార్థులు అన్నారు. మండలం లోని వెంకటాపూర్ గ్రామం అనురాగ్ యూనివర్సిటీలో స్కూల్ ఆఫ్ మేనేజ్ మెంట్ విద్యార్థులు వినియోగదారుడా మేలుకో అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి వినియోగదారుడు వస్తువులను కొనుగోలు చేసే టప్పుడు వివిధ సేవలను వినియోగించేటప్పుడు ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అన్న విషయాలపై అవగాహన కల్పించారు. ప్రతి వ్యాపార ప్రకటన ఏవిధంగా పక్కదోవను పట్టిస్తాయి అనే విష యాలను సోదాహరంగా వివరించారు. ఉదాహరణకు రకరకాల తినుబండారాలు, పానీపూరీలు, సౌందర్య సాధనాలు అనేక ప్రయోజనాలు కలుగుతా యని చెప్పుకొస్తారు. వాస్త వానికి ఆ వస్తువుల సేవలు ఉపయోగించినప్పుడు వారు ఏ ప్రయోజనాలు ఆశించి కొనుగోలు చేశారో అవి సిద్ధించవు దీని వలన వినియోగదారునకు ధన, సమయం, ఆరోగ్య నష్టాలు కలుగుతాయని తెలిపారు. విద్యార్థులు కొన్ని బహుళ ప్రాచుర్యం పొందిన బ్రాండ్లు, వస్తువులు ప్రదర్శించి ఏవిధంగా ప్రకటనలు పక్క తోవ పట్టిస్తాయో చెప్పారు. వినియోగదారుడు మోసపోతే ఏవిధమైన చర్యలు తీసుకొన వచ్చో, ఆపద్ధతి, సమాచారం, విద్యార్థులు తెలిపారు. ఈకార్యక్రమంలో ఎంబీఏ, బీబీఏ విద్యార్థినీ, విద్యార్థులు చాలా ఉత్సాహంగా పాల్గొని వినియోగదారునికి మేలుకొలిపే విధానాలు, పద్ధతులను నేర్పారు.



# మెడిసిటీ హాస్పిటల్ మెగా వైద్య శిబిరం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చి 04): పేద ప్రజలకు వైద్యం అందించ డమే ధ్యేయంగా మెడిసిటీ హాస్పిటల్ పని చేస్తూ... సోమవారం ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మూడు చింతలపల్లి మండల హెడ్ కోటర్స్ వద్ద ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహించారు. డాక్టర్లు మాట్లాడుతూ ఈ వైద్య శిబిరంలో బీపీ, షుగర్ పరీక్షలు, కంటి పరీక్షలతో పాటు, చెవి, ముక్కు, గొంతు, వరిబీజము, బిజకుట్టు, గడ్డలు, కనతులు, థైరాయిడ్ గడ్డలు, గర్భ సంచికి సంబంధించిన సమస్యలు, కుటుంబ నియంత్రణ




ఆపరేషన్లు, చర్మ సమస్యలు, మోకాళ్ళ నొప్పులు, నడుము నొప్పులు, ఊపిరితిత్తుల సమస్యలను చూసి మందులు ఉచితంగా పంపిణీ చేశామన్నారు. ఇట్టి ఈ వైద్య శిబిరంలో 132 మందికి షుగర్, బీపీ, టెస్టులు చేయడం జరిగిం దని తెలిపారు. ఆపరేషన్ అవసరము ఉన్న వాళ్ళ 36 మందిని రిఫర్ రాయడం జరిగిందన్నారు. వీరిని మెడిసిటీ హాస్పిటల్‌కు తరలించి ఉచిత ఆపరేషన్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాట్లు చేసినప్పుడు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమములో పంచాయతీ సెక్రటరీ రాజేశ్వరరెడ్డి, కారోబార్ భాను చందర్, గ్రామ ప్రజలుడాక్టర్లు దేవిక, జాహ్నవి, కుషులు, మార్కెటింగ్ ఇంచార్జి కుమారస్వామి, నాగార్జున, సత్యనారాయణ, కవిత తదితరులుపాల్గొన్నారు.

# మూడు చింతలపల్లి కాదిది... మరో కాశ్మీర్

- మూడు చింతల పల్లి రోడ్డుకు ఇరువైపులా విరబూసిన పూవులు
- కాశ్మీర్ అందాలను తలపిస్తున్న వైనం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (మార్చ్ 04): రోడ్డు ఇరువైపులా చల్లని వాతావరణంతో బంగారు పసుపు రంగు లో కనిపించే ఈ అరుదైన పూల చెట్లు ప్రజలకు ఎంతో సంతోషంగా ఆహ్లాదకంగా ఉన్నా యి. మూడు చింతలపల్లి మండలం పోతారం చౌరస్తా నుంచి మూడు చింతలపల్లి వరకు,జగ్గంగూడలో కనిపించే బంగారు పసుపు రంగులో కనిపిస్తున్న పువ్వులను చూసి ఎంతో ఆనంద పడుతున్న ప్రజలు. ఈ విషయం గురించి మూడు చింతలపల్లి మండల కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.బంగారు పసుపు రంగుల్లో కనిపించే ఈ పువ్వులు సమృద్ధిగా వికసించే బంగారు పసుపు పువ్వులు, ఈ అద్భుతమై న చెట్లను వసంత రుతువు చివరిలో వెచ్చని వాతావరణంలో పూర్తిగా చుట్టుముడతాయన్నారు. సాధారణంగా చెట్టు వికసించినప్పుడు దాదాపు ఆకులు ఉండవు అని వివరించారు. ఇలాంటి వాతావరణం మరి ఎక్కడో కాదు మన మండలంలో ఉండడం ప్రజలకు ఆహ్లాటంగా అందంగా కనిపించి సంతోషపరుస్తున్న ఈ బంగారు పసుపు రంగుల పువ్వులు.



# ప్రజా వాణికి వచ్చే అర్జీలను పెండింగ్‌లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలి

- జిల్లాలా ఆఫీసర్ చంద్రావతి, రెవెన్యూ ఆఫీసర్ హరి ప్రియ
- ఈ సారి ప్రజావాణి కి 98 అర్జీలు దాఖలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మార్చి 04): ప్రజా వాణి కి వచ్చే అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా వెంటనే పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లా ఆఫిసర్ చంద్రావతి,జిల్లా రెవెన్యూ అధికారిణి హరి ప్రియ లు అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయము లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 98 అర్జీలను లా ఆఫీసర్ చంద్రావతితో కలిసి డిఆర్వో హరిప్రియ స్వీకరించారు. అర్జీలను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ... దరఖాస్తులను పెండింగ్ లో పెట్టకుండా వెంటనే సమస్యలను పరిష్కరించాలని డిఆర్వో సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సహకారంతో గ్రామాభివృద్ధి

## చంద్రవంచలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చంద్రవంచలో సీసీరోడ్డు పనులు ప్రారంభిస్తున్న కాంగ్రెస్ శ్రేణులు.

తాండూరు రూరల్ మేజర్‌న్యూస్ (మార్చి 04): స్థానిక ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి సహకారంతో చంద్రవంచ గ్రామంను అభివృద్ధి చేస్తా మని కాంగ్రెస్ నాయకులు అన్నారు. సోమవారం మండల పరిధిలోని చంద్రవంచ గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ కింద రూ.10 లక్షలతో సీసీరోడ్డు పనులు ప్రారంభించారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ... చంద్రవంచ గ్రామం అభివృద్ధికి ఎమ్మెల్యే ఎన్ని నిధులైన ఇస్తామని మాట ఇ చ్చారని చెప్పారు. ఇచ్చిన మాట ప్రకారం గ్రామంలో సీసీ రోడ్లు పనులు ప్రారంభించామని అన్నారు. గ్రామంలో కర్నెప్ప ఇంటి నుంచి బొడ్రాయి వరకు రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు విజయ్కుమార్, అంజిలప్ప, అనంతప్ప, నర్సిములు, బాలకృష్ణ, గోపాల్, ఎల్లప్ప, మంజూర్లు ఉన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి

- అవుశాపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి
- అవుశాపూర్‌లో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మరమ్మత్తు పనులు పరిశీలించిన కావేరి



ఘట్‌కేసర్, మేజర్ న్యూస్(మార్చి, 04):మండలంలోని అవుశాపూర్ గ్రామంలో జాతీయ రహదారి సర్వీస్ రోడ్డు మరమ్మత్తు పనులను ఆ గ్రామ మాజీ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. సదరు రోడ్డు సమస్యలపై ఇటీవల ఆ శాఖ అధికారులకు గ్రామ కావేరిమచ్చేందర్ రెడ్డి ఫిర్యాదు చేయగా స్పందించిన అధికారులు మరమ్మతు పనులను ప్రారంభించారు. ఆ పనులను పరిశీలించిన ఆమె మాట్లాడుతూ నాణ్యత లోపం లేకుండా మరమ్మతు పనులు చేపట్టాలని, ఫిర్యాదులో పేర్కొన్న ఇతరత్రా రోడ్డు సమస్యలను పరిష్కరించాలని అధికారులను కోరారు.కార్యక్రమంలో కావేరి వెంట మచ్చేందర్ రెడ్డి, ఆ శాఖ సిబ్బంది ఉన్నారు.

# ప్రభుత్వ భూములను కాపాడండి మహాప్రభో

**-ప్రభుత్వ భూములకు రక్షణ కరువు -గుడుల పేరుతో ట్రస్టుల పేరుతో కబ్జాలు అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్నారు**

**బాధ్యులను శిక్షించి ప్రభుత్వ భూములను కాపాడండి -తోల్‌కట్ట మాజీ సర్పంచ్ బోలిగిద్ద సత్యనారాయణ**

**-సోమవారం తాసిల్దార్‌కు ఫిర్యాదు చేసిన తోల్‌కట్ట గ్రామస్తులు -ఫిర్యాదులు చేసినా సరే చర్యలు శూన్యం**



మొయినాబాద్ మేజర్ న్యూస్ : మొయినాబాద్ మండల్ హైదరాబాద్ కు కూతవేటు దూరంలో ఉండడంతో భూముల ధరలు కోట్లల్లో పెరిగిపోయాయి దాంతో రియల్ స్టేట్ వ్యాపారుల కన్ను ప్రభుత్వ భూములపై పడింది రియల్ ఎస్టేట్ వ్యాపారులు మండల్ లోని అజీజ్ నగర్ హిమాయత్ నగర్ కనకమామిడి తోల్కట్ట తదితర గ్రామాల్లో ప్రభుత్వ భూములు విచ్చలవిడిగా కబ్జాలకు పాల్పడుతున్నారు ట్రస్టుల పేరుతో కొందరు కబ్జా చేస్తే మరికొందరు గుడుల పేరుతో కబ్జాలు చేసి కోట్లాది రూపాయల విలువ చేసే ప్రభుత్వ భూములను అక్రమ కబ్జా చేసి ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతున్నారు అదే కోవలో హిమైత్ నగర్ రెవెన్యూ పరిధిలో హైదరాబాద్ బీజాపూర్ రహదారికి అనుకొని ఉన్న ప్రభుత్వ భూమిని కొందరు వ్యక్తులు కబ్జా చేసి ప్రహరీ గోడలు నిర్మిస్తుంటే అజీజ్ నగర్ రెవెన్యూ పరిధిలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ భూమిని కబ్జా చేసి రాత్రికి రాత గుడులు గుడులు నిర్మించారు గుడుల పేరుతో కోట్లాది విలువచేసే భూమిని కబ్జా చేశారు ఆంధ్ర ప్రాంతానికి చెందిన ఓ బడా రియల్ వ్యాపారి కనకమామిడి గ్రామ రాజకీయ నాయకుల అండతో 510 సర్వే నెంబర్ లో ఏకంగా సుమారు 25 ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జా చేశారు తోల్కట్ట గ్రామ రెవెన్యూ పరిధిలో గల ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 85 సర్వేనెంబర్ 107 సర్వేనెంబర్ 140 సర్వే నంబర్ 155 లో ట్రస్టుల పేరుతో ఎక్స్ సర్వీస్ మ్యాన్ పేరుతో ప్రభుత్వ భూమిని కబ్జా చేసి ఏకంగా రిజిస్ట్రేషన్లు చేశారని అక్రమ కబ్జాలు చేస్తూ అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తున్న రియల్ వ్యాపారుల నుండి ప్రభుత్వ భూములను రక్షించాలని సోమవారం తోల్కట్ట మాజీ సర్పంచ్ నారాయణ ఆ గ్రామస్తులు మండల తాసిల్దార్ కు ఫిర్యాదు చేశారు 1954 నుండి 2023 వరకు ప్రభుత్వ భూమిగా రికార్డుల్లో ఉన్న సర్వే నంబర్లు గత సంవత్సరం అక్టోబర్ నెలలో ట్రస్టుల పేరుతో రిజిస్ట్రేషన్ చేసి పట్టా భూమిగా మార్చారని తోల్కట్ట గ్రామ మాజీ సర్పంచ్ బొలిగిద్ద సత్యనారాయణ మరికొందరు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు గత 70 సంవత్సరాలుగా నిరుపేదలైన రైతులకు వ్యవసాయం కొరకు ప్రభుత్వాలు కేటాయిస్తే ఇప్పుడు కొందరు దళారులతో అధికారులు కుమ్మక్కై ప్రభుత్వ భూమిని పట్టా భూమిగా మార్చి రియల్ ఎస్టేట్ వ్యాపారం లో చేస్తున్నారని ఆయన అన్నారు సర్వే నంబర్ 85 సర్వేనెంబర్ 107 లో ప్రభుత్వ భూములు పట్టాగా మార్చారు మరి రైతులు వ్యవసాయం చేసుకుంటున్నా లవని పట్టాగా ఉన్నా ప్రభుత్వ భూములు కూడా పట్టాగా మార్చాలని వారు డిమాండ్ చేశారు లేదంటే అక్రమ రిజిస్ట్రేషన్లు చేస్తూ ట్రస్టుల పేరుతో గుడుల పేరుతో కబ్జా చేసి పట్టాగా మార్చిన రియల్ వ్యాపారులపై చట్టపరమైన చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను రక్షించాలని తాసిల్దార్ ను కోరారు.









## ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న కేబీ సైనిక్ విద్యాసంస్థల యాజమాన్యం : జస్టిస్ వెంకటేశ్వర్ రెడ్డి




తుర్కయంజాలు, మేజర్ న్యూస్ (మార్చి 4) : దేశ భవిష్యత్, నవ భారత్ నిర్మాణం విద్యార్థుల చేతుల్లోనే ఉందని జస్టిస్ వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాలు మున్సిపాలిటీ పరిధి, మన్నెగూడలోని జెఎంఆర్ ఫంక్షన్ హాల్ లో కేబీ సైనిక్ విద్యాసంస్థల యాజమాన్యం ఈకో-2024 పేరిట వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జస్టిస్ వెంకటేశ్వర్ రెడ్డి, తుర్కయంజాల్ మున్సిపాలిటీ కమీషనర్ బి.సత్యనారాయణ రెడ్డి, ప్రముఖ పర్సనాలిటీ డెవలపర్ డా. శ్రీనాథ్ చారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యనందిస్తున్న కేబీ సైనిక్ విద్యాసంస్థల యాజమాన్యానికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. కేబి విద్యాసంస్థలో చదివిన పలువురు విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఎంతో గర్వకారమని అన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో ముందుకు సాగాలన్నారు. సైన్స్, విద్యారంగంలో వస్తున్న మార్పులను గమనించాలని, విద్యార్థులు భవిష్యత్‌లో అత్యున్నతమైన ఘనతలు సాధించి, నవ భారత నిర్మాణంలో ఉన్నత పాత్ర పోషించాలని సూచించారు. సమాజంలోని కాలమాన పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులపై తల్లితండ్రుల పర్యవేక్షణ ఎంతో అవసరమన్నారు. తల్లితండ్రులు కొంత సమయాన్ని తమ పిల్లలకు కేటాయించి, విద్యార్థలకు విలువలతో కూడిన విద్యాబోధనకు కట్టుబడి ఉండాలన్నారు. విద్యార్థులకు సమయపాలన, బాధ్యత, పెద్దలపట్ల, గౌరవం దేశభక్తి పెంపొందించడంలో పాఠశాల యాజమాన్యం, తల్లిదండ్రులు బాధ్యత వహించాలన్నారు. అదే విధంగా వార్షికోత్సవ వేడుకలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, వైవిధ్యభరిత నృత్యాలు, కరాటే, యోగా తదితర కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కేబీ స్కూల్ చైర్మన్ సీఎన్ రెడ్డి అరుణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు అరుణ్, కరస్పాండెంట్ భూపతిరెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లితండ్రులు, పూర్వ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

### పశువైద్యాధికారి విజయకుమార్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మార్చి 4 ) గాలి కుంటి వ్యాధి నివారణ టీకాలను పశువుల కాపరులు. రైతులు సద్వినియోపరుచుకోవాలని ఆమనగల్లు పశువైద్యాధికారి డాక్టర్ విజయకుమార్ కోరారు. సోమవారం ఆమనగల్లు పట్టణంలోని పశువైద్య కేంద్రంలో. ఆవులు, గేదెలకు గాలికుంటు. టీకాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతులు, గొర్రె కాపరులు ఈ అవకాశాన్ని సద్వినియోపరుచుకోవాలని కోరారు. మండలంలోని అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 32 ఆవులు, 25 గేదెలు, మొత్తం 347 పశువులకు టీకాలు వేయడం జరిగిందని ఆయన తెలిపారు.

## యువకుడు అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మార్చ్04):ఓ తండ్రి తన కొడుకును మందలించడంతో మనస్థాపానికి గురై ఇంటి నుండి వెళ్లిపోయిన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్, పహాడీ షరీఫ్, ఓమర్ కాలనీకి చెందిన షేక్ అహ్మద్ పెద్ద కుమారుడు షేక్ అలీ వయస్సు 18 సంవత్సరాలు. పహాడీ షరీఫ్ లో కార్ సర్వీసింగ్ వర్క్ షాప్ లో పనిచేస్తున్నాడు. ఈనెల 2న సుమారు 4:00గంటలకు షేక్ అహ్మద్ అతని కొడుకును చెడు ప్రవర్తన గురించి మందలించాడు. మనస్థాపానికి గురైన అతని కొడుకు షేక్ అలీ ఇంటి నుండి వెళ్లిపోయాడు. తర్వాత షేక్ అహ్మద్ అతని కుమారుడికి ఫోన్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ అని చూపించింది. దానిపై అతని గురించి చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల వద్ద వెతికిన ఫలించలేదు. కాబట్టి తగు చర్యలు తీసుకోవాలని షేక్ అహ్మద్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.